అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజన్ వారి తామరమందునే వాడండి!

ఆంధ్రపత్రిక

అన్ని నొప్పులకు అమృతాంజనము -60 సంవత్సరముల నవదే పరీక్షించినది!

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 42. సంచిక 190 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సోమవారం 10-10-1955 Reg. No M. 1118 4 పేజీలు 1 అణా

పంజాబు పెప్సూ పరదల్లో కొన్నివేల జనసష్టం

12 వేల గ్రామాల ధ్వంసం

జలంధర్, అక్టోబరు 8 పంజాబులో వరదల మూలంగా ప్రాణనష్టం విపరీతంగా వున్నట్లు మునిగిపోయిన ప్రాంతాలనుంచి ఇప్పుడిప్పుడే వస్తున్న వార్తలవల్ల తెలుస్తోంది

పంజాబు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ప్రాణనష్టం ఎంతో ఖచ్చితంగా చెప్పలేముగాని, కొన్ని వేలవరకూ వుండివచ్చునని తేలికగా చెప్పవచ్చునన్నారు.

జలంధర్ డివిజన్‌లో పేలాది క్రజా, పశువులు నష్టపోయినట్లు కమిషనర్ ప్రకటించారు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భీమసేన్ సచార్ అంబాలాలో మాట్లాడుతూ సుమారు 15000 గ్రామాలలో దాదాపు 20 వరదకు లోనైనాయన్నారు

కమిషనర్ శ్రీ పి ఎన్ సింగ్‌తో కలిసి శ్రీ సచార్ వరదకు లోనైన ప్రాంతాలను విమానంలోనుంచి చూసి వచ్చారు దాదాపు 80 కోట్ల రూపాయలు విలువచేసే ప్రత్తి, వరిపైరులు నాశనమయి వుంటాయనీ, 175 వేల ఇళ్ళు బాగా నష్టపడివుంటాయనీ భయపడుతున్నామన్నారు. మరీ నష్టపడినవి జలంధర్, ఫిరోజ్‌పూర్, లూధియానా జిల్లాలని అన్నారు.

పెప్సూలో పరిస్థితి మెరుగు

ఇదిట్ల వుండగా పెప్సూలో వరది పరిస్థితి చాలావరకూ మెరుగైంది రాష్ట్రమంతటా కడిచిన మూడు రోజులూ హాయిగా ఎండ గాస్తున్నది అయితే ఇంకా నీటిమట్టం విపరీతంగా మిగిలిపోయి గ్రామాలూ వున్నాయి వరదబాధిత ప్రాంతాలనుంచి ప్రజలు పట్నాలకూ వచ్చివేస్తున్నారు

ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ధ్వంసం కాండ జరిగిపోయిందనీ, పశువులు కాయలు ఏమంత కులభమయినవి కావనీ అన్నారు మొత్తం రాష్ట్రంలో మూడు రోజుల కుంధవర్షంవల్ల ఇళ్ళు కూలిపోయినందున 50 మంది చనిపోయి నట్లు అధికారవార్త 7 వేల పశువులు చచ్చిపోయాయి 5 లక్షల ఎకరాలలో పైరులు ధ్వంసమయిపోయాయి 800 గ్రామాలు పూర్తిగా కొట్టుకు పోయాయి 5 వేల గ్రామాలు నష్టం పాలయాయి ఒక వెయ్యి గ్రామాలకు తీవ్రనష్టం కలిగింది

పెప్సూలో 200 మంది మరణం

పాటియాలా, అక్టోబరు 9 పెప్సూలో వరదవల్ల మృతి చెందినవారు 200 అని తాజావార్తలవల్ల తెలిసింది కర్నూలు జిల్లాలోనే 150 మంది చనిపోయారట

శ్రీ నెహ్రూ పర్యటన

అంబాలా, అక్టోబరు 9 ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ పంజాబు పెప్సూలలో వరదలో మునిగిన ప్రాంతాలు పరిశీలించేందుకు విమానంలో వెళ్లారు

వారితో పంజాబు గవర్నరు, పంజాబు, పెప్సూ, ముఖ్య మంత్రులు మొదలైనవారు వెళ్లారు

ఇవ్వాళ భారతవిమానదళానికి చెందిన డకోటా విమానంలో 70 వేల పౌనుల ఆహార పదార్థాలను వరద ముంపుకు లోనైన ప్రాంతాలకు విసిరివేయటానికి చూస్తారు

న్యూఢిల్లీలోకి యమునజాలు

చరిత్రలో మొదటిసారి

న్యూఢిల్లీ, అక్టోబరు 8 యమునా నది వరద ప్రవాహం న్యూఢిల్లీలోకి వచ్చింది ఇట్లా ఈ నదిజలాలు నగరంలోకి రావటం ఇప్పుడు ప్రతికివున్న వారెవరూ కనీ వినీ ఎరుగరని తెలిసింది

న్యూఢిల్లీలోని మధిరా రోడ్డుమీద గల కేంద్ర రిజర్వ్‌బాంకు కరెన్సీ నోటుమలాలు నీళ్ళలో వున్నాయి

యమునా ప్రమాదం

యమునానదిలో ప్రవాహం ఇవ్వాళ ప్రమాద స్థాయికన్నా 67 అడుగులు వుంది ఇది ప్రమాదకర ప్రమాణం కాని కరి అడుగుల ఈనాటి వరద రాత్రికంటే తెల్లవారి ఎక్కువ కావటంతో పాదారా తిరిగిన ప్రాంతాలు మునిగిపోయాయి వీటికి రక్షణ కలిగిస్తున్న కట్టను కాపాడటానికి సైనికులు ఇంజనీర్లు రాత్రంతా పని చేస్తూనే వున్నారు తెల్లవారి ఎడ్ప్రమాణం అక్కడ మీద నుంచి పారి ప్రవహించి ఆ ప్రాంతాలను ముంచివేసింది

నేడే ఫజులాలీ కమిషన్ నివేదిక వెల్లడి

నెహోవాల్‌దాడికి పరిహారం

పాకిస్తానుకు ఢిల్లీ జ్ఞాపిక

కరాచీ, అక్టోబరు 8 మే 7వ తేదీన పాకిస్తాన్ స్థలం కాశ్మీర్ పరిహద్దులు దాటి 12 మంది భారతీయులను చంపినందుకు-నెహోవాల్ సంఘటనకు - పరిహారం 12 లక్షలు ఇవ్వవలసిందనిభారతదేశం పాకిస్తానుకు మరొకసారి జ్ఞాపకం చేసిందని నమ్మకంగా తెలుస్తున్నది ఈ పంపకం ఈవారం మొదటో కరాచీకి అందిందట

నెహోవాల్ సంఘటనకు పాకిస్తానే బాధ్యత అని సమితి పరిశీలకులు స్పష్టపరిచారు.

ఐసెన్‌హోవర్

ఇంకా ప్రమాదం నుంచి బయటపడలేదట

డెన్వర్ అక్టోబర్ 8 ఐసెన్‌హోవర్ ప్రమాదం నుంచి బయటపడ్డట్లేదనిపిస్తున్న వార్తలమీదఅధ్యక్షుని ప్రచార కార్యదర్శి స్టీడు వ్యాఖ్యానిస్తూ, మితిమీరిన నిబ్బరం మంచిది కావని హెచ్చరించారు

"అధ్యక్షుని వ్యాధి వయమవుతూనే ఉన్నది అయితే ఇంకా చాలాకాలం పడుతుంది ఇప్పటికంతకాలం వరకూ అధ్యక్షుని అస్వస్థత నుంచి తీసుకువచ్చే ఉద్దేశమేలేదు" అని ఆయన ఎరిగించారు

అయుధాల తగ్గింపు

ఐసెన్‌హోవర్ ప్రతినిధి ఆశాభావం

న్యూయార్క్, అక్టోబరు 8 ఆయుధాల తగ్గింపు సమస్యపై చివరికి ఎట్లాగయినా ఒప్పందం కుదురుతుందనే ఆశతో వున్నదని ప్రసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రత్యేక ప్రతినిధి హారోల్డు స్టాసెన్ నేడు విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు ఈయన సమితి ఆయుధాల తగ్గింపు ఉపసంఘంలో అమెరికా ప్రతినిధి

బ్రిటిష్ సాయుధబలాల్లో లక్షమంది తగ్గింపు

రెండున్నరఏళ్లలో జరుగుతుందని ఈడెన్ ప్రకటన

బోర్న్‌మత్, అక్టోబరు 8 1956 ఏప్రిలునాటికి బ్రిటిష్ తన సాయుధబలాలలో లక్షమందిని తగ్గించుకుంటుందని బ్రిటిష్ ప్రధాని ఈడెన్ నేడిక్కడ కన్సర్వేటివ్ పార్టీ వార్షిక సమావేశంలో వెల్లడించారు. అట్లా తగ్గించివేయటమంటే బ్రిటిష్ సాయుధబలాలసంఖ్య 7 లక్షలు అవుతుంది

ప్రధాని ఈడెన్ తన ప్రసంగంలో ఇంకా తూకింది అంశాలను కూడా వివరించారు

"నిర్బంధ సైనికులసంఖ్యకూడా తగ్గించుకుంటుంది నిర్బంధ సైనికసేవకు పిలవబడేవారి వయఃపరిమితి పెంచబడుతుంది అయితే నిర్బంధసైనిక సేవాకాల పరిమితిమాత్రం ఇప్పటి 2 సం॥ లు ఉంటుంది

ఈ కాలశేషాలలో జరిగే అగ్రరాజ్యాల విదేశాంగమంత్రుల సమావేశం చాలా కష్టంగానే సాగుతుందనిపిస్తున్నది ఎవి సమయిన అభివృద్ధినీ సాధించకుండానే వాయిదాపడేవచ్చుమకూడా ఇట్లాంటి చెనకంజలు తప్పనిసరి అవుతవి

అయినా, మొత్తంమీద అంతర్జాతీయ పరిస్థితి కుదుటే సంతృప్తికరమన్నా చాలా మెరుగా ఉన్నదనే చెప్పాలి యూరపులోనూ, తూర్పుఆసియాలోనూ అంతర్జాతీయ సమస్యలు పరిష్కారమయి అంతర్జాతీయ సహకారంగా లేవు అంటే అగ్రరాజ్యాలు తమ లక్ష్యాలను మార్చుకున్నవని కాదు ఇతరులదగరఉన్న ఆయుధాలను గురించి తెలుసుకుని, వాస్తవాలతో తృప్తిపడదలచినవి కొత్తవాటిని సంపాదించుకొనటానికి ప్రయత్నిస్తే, అది ఎక్కడికో తమకు ఇష్టంలేని చోటికి తమను నెట్టివేయవచ్చునన్న భయంతో ఆ విధంగా నిల్చియుంచినవని చెప్పవచ్చును

పశ్చిమానియాలో ప్రమాదం

పశ్చిమానియా పరిస్థితిమాత్రం క్లిష్టంగా ఉన్నది. ఇది ప్రమాదకరంగా పరిణమించవచ్చును ఈజిప్టు, ఇజ్రేల్ అమ్యాయున్నవి పైరుస్థిరి, ఒకరికన్నా ఒకరు బలపడాలని వాళ్లు చేస్తున్న ప్రయత్నాలు అందరికీ తెలుసు దీనివల్ల ఆయుధాలసేకరణ పోటీఏర్పడటమేకాక, ఎవరియినా తమ ఎక్కువబలంగాఉన్నట్లు భావించినప్పుడు ఎదటివాళ్ళమీద దాడి చేసే ప్రమాదంకూడా ఉన్నది సాధారణంగా యుద్ధాలు ప్రారంభమయేది అట్లాగే

పశ్చిమానియాలో పైరు ద్వారాన్ని తొలగించటానికి అనేకపద్ధతులు ఉపయోగించబడ్డవి మనంకూడా ఆయుధాల సరఫరా యివిషయంలో సమతుల్యతాయి నెలకొల్పటానికి ప్రయత్నిస్తున్నాము ఇప్పుడు బయటనుంచి ఒక అగ్రరాజ్యం వచ్చు, భారీఎత్తులో ఆయుధాలు సప్లయి చేస్తే పరిస్థితి తిలకిందులుకావటప్పుడు అగ్రరాజ్యాలు అత్యనిగ్రహం చూపుకు నేందుకూ, అంతా కలిసి ఇతరులను నిగ్రహించటానికి ఒప్పందం కుదుర్చుకొనటం అవసరం

ఇండోచైనా సమస్య ప్రపంచశాంతికి భిన్నపరుస్తుందన్న పరిస్థితులు ఏర్పడినప్పుడు కామన్వెల్త్ దేశాలకి వేరుగా ఎంతో ఉపయోగించింది ప్రపంచ వ్యవహారాల్లో కామన్వెల్త్‌ అభిప్రాయం ఎప్పుడూ కనిపిస్తూనే ఉంటుంది

మొరాకో స్వపరిపాలనకు ఫ్రెంచి పథకం

ప్రతిపక్ష ఆక్షేపణల ఓటమి

పారిస్, అక్టోబరు 9 మొరాకో స్వపరిపాలనకు ఫ్రెంచి ప్రధాని పోర్ ప్రతిపాదించిన పథకాన్ని ఆక్షేపిస్తూ కన్సర్వేటివ్‌లు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఫ్రెంచి పార్లమెంటు నేడు తోసివేసింది గత ఆగస్టులో జరిగిన ఒప్పందాన్ని ఇంతవరకూ అమలుపరచనందుకు ప్రభుత్వాన్ని నిరసిస్తూ కన్సర్వేటివులు ప్రతిపాదించిన తీర్మానంకూడా వీగిపోయింది ఈ కారణంవల్ల ప్రభుత్వ మొరాకో విధానాన్ని పార్లమెంటు ఆమోదించగలదని భావించబడుతున్నది

ఫ్రెంచి ఫిరంగి సైన్యానికి చెందిన 800 మంది రిజర్వ్ సైనికులు విన్నదూయాపేలో ఉత్తరాఫ్రికాకు వెళ్లేగడకు విరాకరిస్తూ ప్రదర్శనలు జరిపారు ఈ సందర్భంలో రిజర్వ్ సైనికులు వాళ్ళ అభిమానులు పోలీసులతో పీకులాట తీవ్ర పోరాటాలు జరిపారు ప్రదర్శనదారులు పెట్రోలు సీసాలను అంటించి విసిరికొట్టారు వీటికి "మాలటోవ్ కాకాయిలుట్లు" అని పేరు పెట్టబడ్డది

ఈ సంఘర్షణలో 50 మంది పోలీసులు గాయపడ్డారు అయితే యీ వేళ మొత్తానికి రిజర్వ్ సైనికులను ఉత్తరాఫ్రికాకు పంపటం జరిగింది

ప్రతిపాదనలపై తీవ్ర వాదోపవాదాలు తప్పనిసరి

సవరణలను అంగీకరిస్తే ప్రతిపాదనలన్నీ మారే ప్రమాదం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 9, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణను గురించి విచారణ జరిపిన ఫజలాలీ కమీషను నివేదికను కేంద్ర ప్రభుత్వం రేపు పెల్లడిచేస్తున్నది నివేదికారీశాలు అన్నీ దాదాపు ఇదివరకే పెల్లడిఅయినవి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం, బళ్ళారి, సిరిగుప్ప, హోస్పేట తాలూకా ప్రాంతాలను ఆంధ్ర రాష్ట్రంలో చేర్చడం మొదలైన విషయాలపై లోగడ ఆంధ్ర పత్రిక ప్రచురించిన వివరాలకూ నివేదికాంశాలకూ ఏమీ లేదనే చెప్పవచ్చును

నివేదిక పెల్లడి అవుతున్నది గనుక ఇక దీనిపై వివిధ ప్రాంతాలవారు అభిప్రాయాలను ప్రకటించుతూ వస్తారు ప్రత్యేక మహారాష్ట్ర రాజ్యం ఏర్పడ నందుకు మహారాష్ట్రులు, విశాలాంధ్ర ఏర్పడినందుకు ఆంధ్రులు ఎక్కువగా ఆనందోత్సాహ చెందవచ్చును అయితే పోయిన బళ్ళారి, సిరిగుప్ప, హోస్పేట తాలూకాలు తిరిగి లభించినందుకు ఆంధ్రులు, బీదర్ జిల్లాలో సహా హైదరాబాద్ రాజధానిగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినందుకు తెలంగాణా వారు సంతోషింపవచ్చును।

ఏమైనా నివేదికపై తీవ్ర వాదోపవాదాలు తప్పవట్లే కన్పిస్తుంది. పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు అన్ని ప్రాంతాలవారూ నివేదికాంశాలకు సవరణలను సూచించవచ్చును అయితే కొన్ని ప్రతిపాదనలు సవరిస్తే నివేదికలో చాలా సవరణలను చేయవలసి రావచ్చును కేంద్ర ప్రభుత్వం ఇంతవరకూ నివేదికను యథాతథంగా అంగీకరించాలనే దోరణిలోనే వుంది

అధిష్ఠానవర్గం వారు ముందు నివేదికను పరిశీలించి రాష్ట్రప్రభుత్వాలకూ ప్రతిపక్షకాంగ్రెస్ సంఘాలకూ అనుసరింపదగు విధానాలను సూచింపవచ్చును। ఈ నివేదికను అనుసరించి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఎన్నికలకు ముందే జరగవి పక్షంలో ఎన్నికలు ఉద్రేక, ఆవేశపూరిత వాతావరణంలో జరగడం, ఎన్నో అవాంఛనీయ పరిణామాలకూ దారితీస్తుంది కనుక రాష్ట్ర పునర్నిర్మాణం ముందుగానే జరగాలి



భారతి ఉపాధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్‌ను ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి కేసీ దర్శించినప్పటి చిత్రం

భాషారాష్ట్రాల ఏర్పాటు దేశానికి బాగాబలం చేకూర్చడానికే

ప్రజల ఆందోళన గమనించే పునర్విభజన చేస్తున్నారని వినోబాజీ భావం

సర్వకోట, అక్టోబరు 7 "భాషా సూత్రం ప్రాతిపదికగా ఏర్పడే రాష్ట్రాలు దేశానికి ఇనుమడించి బలం సమకూర్చితివని గ్రహించాలి ప్రజల సౌకర్యం, భాషలను అభివృద్ధి చెయ్యవచ్చే భాషాధారక రాష్ట్రాల సూత్రంలోని ఉద్దేశం" అని ఆచార్యభావే ఈ వేళ చెప్పినట్లు అన్నారు

ఆంధ్రలో అక్టోబరు 2 వ తేదీనుంచి (బుధవి) ఆచార్య వినోబాభావే భూదానయాత్ర ప్రారంభించారు ఈ అరవై రోజులలోనూ 1693 ఎకరాలు, 6 గ్రామాలూ భూదానానికి విరాళంగా సేకరించారు

సర్వకోటలో చేసిన ప్రార్థనానంతరం జరిగిన పెద్ద ఎత్తులో ప్రసంగిస్తూ ఆచార్యభావే ఇట్లా ఉద్బోధించారు "దేశంలో ఆర్థిక, సాంఘిక, నీతి, సిద్ధాంతి, భాషా రంగాలలో కనిపించే విభేదాలు దేశ కీర్తి తెచ్చేవిగాని అవరోధాలు కావు ఈ విభేదాలను సమన్వయం చేసే "అహింస" అనే "సమన్వయ కళ"ను మనం అలవరచుకోవాలి

"భూదాన విప్లవం మన ఆర్థిక సమస్యలను చాలావరకు పరిష్కరిస్తుంది అరచేతివేళ్లలాగా సాంఘిక రంగాలో పరిఢవిల్లేవన సమస్యలు కొలంగడం సాధ్యంకాదు కొలమంగాక కొలంగా ఎక్కువ అవని రివువుతుంది మరికొంతమందికి కొలంగా ఎక్కువ అవుతుంది ఏమైనప్పటికీ ఈ వాదన్నంతి ఎక్కువ విభేదాలు ఉండడానికిమాత్రం పనికిరాదు

"భాషా సూత్రంపై ఏర్పడే రాష్ట్రాలు మన దేశానికి ఇనుమడించి బలం సమకూర్చితివని గ్రహించాలి ప్రజల సౌకర్యం, భాషాభివృద్ధి భాషాధారక రాష్ట్రాల సూత్రం ఉద్దేశం ప్రజలు చాలా ఆందోళనపడి, కావాలని కోరుతున్నారు కనుక ఇప్పుడు రాష్ట్రాల రీహద్దులు మార్చి వేస్తున్నాగ"

నివేదికపై ఆవేశాలు కూడదు

కలకత్తా, అక్టోబరు 9 రాష్ట్రాలపునర్నిర్మాణ సంఘ నివేదిక విషయమై ఆదేశాలు పనికిరావని కేంద్ర మంత్రులు ఇద్దరు నిన్న భారతి ప్రజలకు హెచ్చరిక చేశారు మ్యాకలకత్తాలో రాజకీయ సభలో ఇట్లా గూర్చాడు హోం మంత్రి డా॥ కట్జూ, సమాచార శాఖ కార్యాల మంత్రి శ్రీ జగజీవన్‌రాం యీ హెచ్చరిక చేశారు

ఈ విషయంలో ఉద్రేకపడితే, మనం కష్టపడి సంపాదించుకున్న స్వాతంత్ర్యానికే ప్రమాదం రావచ్చునని, భారతీయులు తమ భారతీయుడ మనే అంశాన్ని మరిచిపోయి విచ్ఛిన్నంగా ప్రవర్తించినప్పుడే దేశ స్వాతంత్ర్యం నశించినట్లు చరిత్ర నిరూపిస్తున్నదనీ శ్రీ జగజీవన్‌రాం అన్నారు

ఓటులేగు

"భాషా సూత్రంపై ఏర్పడే రాష్ట్రాలు మన దేశానికి ఇనుమడించి బలం సమకూర్చితివని గ్రహించాలి ప్రజల సౌకర్యం, భాషాభివృద్ధి భాషాధారక రాష్ట్రాల సూత్రం ఉద్దేశం ప్రజలు చాలా ఆందోళనపడి, కావాలని కోరుతున్నారు కనుక ఇప్పుడు రాష్ట్రాల రీహద్దులు మార్చి వేస్తున్నాగ"

నేతాజీ మరణ విచారణ

సంఘాన్ని నియమించ నెహ్రూ సంసిద్ధత

కలకత్తా, అక్టోబరు 7 నేతాజీ మరణానికి దారితీసిన పరిస్థితుల గురించి విచారణ జరపడానికి చిన్న అధికార సంఘాన్ని నియమించడానికి తమ కేమీ అభ్యంతరం లేదని ప్రధాని శ్రీ నెహ్రూ మేజరు జనరల్ షానవాజ్ ఖాన్‌కు చెప్పారని తెలిసింది

నేతాజీ స్మారక సమితి సమావేశం నేడు జరిగింది నేతాజీ మరణంగురించి విచారించడానికి ఒక సంఘం నియమించాలని నిశ్చయించారు శ్రీ బోసు కుటుంబంలో ఒకరిని యీ సంఘంలో భ్యులుగా తీసుకోవాలనికూడా నిర్ణయించారు సంయుక్త విచారణ సంఘానికి జపాను అంగీకరిస్తే ఈ అధికార సంఘం అక్కర్లేదని అభిప్రాయపడ్డారు

కాశ్మీరు ఉన్న భారతదేశ పటం

కరాచీ ఆక్షేపించలేదు

కరాచీ, అక్టోబరు 8 ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న పరిశ్రమలు ఎంతలోగల భారతదేశపు గుర్తుగాలలోనీ భారతదేశ పటాన్ని తొలగించవలసిందిగా పాకిస్థాన్ ప్రభుత్వం తమకేమీ తెలియపరచలేదని స్థానిక భారతి ప్రతినిధి కార్యాలయం వారన్నారు

ఈ దేశపటంలో కాశ్మీర్ భారతదేశభాగంగా చూపబడిందనీ, అందుచేత ఈ పటాన్ని ఆగుకాగలాలు మంచి తీసివేయించవలసిందిగా పాకిస్థాన్ ప్రభుత్వం భారతి ప్రతినిధి కార్యాలయంతో మాట్లాడుతున్నదనీ ఇవ్వాళ ప్రాద్దున ఒకపత్రిక ప్రచురించింది

అధ్యక్షుడు ఫజలాలీ

సభ్యుడు పండిట్ కుంజ్రూ



సభ్యుడు పణిక్కర్.

శాసనసభల ఉపాధ్యక్షులు

ఉపమంత్రుల హోదా

లక్నో, అక్టోబరు 9: పార్లమెంటు శాసనసభల, ఉపాధ్యక్షులు ఇకనుంచీ, పరికఉద్యోగాలు చేపట్టందు వీలుపుండకుండా ఏర్పాటు జరగవలసినట్లు తెలియవస్తున్నది

ఈపద్ధతి అమలులోకి వచ్చినప్పటి నుంచి వీరిని ఉపమంత్రులు హోదాతో చూస్తారు జీతాలు, భత్యాలు కూడా వారికి ఇచ్చివేస్తే ఇస్తారు ప్రస్తుతం వీరికి రూ 600 మాత్రం జీతంగా ఇస్తున్నారు ఇకనుంచీ రూ 750 జీతం, 150 భత్యం ఇస్తారు వీరికి కూడా ఉపమంత్రులకు ఇస్తున్నట్లే అద్దెతో నిమిత్తం లేకుండా ఇళ్లు ఇస్తారు. ఉచిత వైద్యసౌకర్యాలు సమకూర్చుతారు అద్దెలేకుండా ఇంటిని ప్రభుత్వం చూపించలేకపోతే, ఇంటో అద్దెపుగాను రు 175 భత్యం ఇస్తారు.

మైసూరు విధానసౌధం

బెంగుళూరు, అక్టోబరు 8 విధాన సౌధం (శాసనసభా భవనం) నిర్మాణం పూర్తి కావచ్చిందని ప్రారంభోత్సవం తేదీ వివరాలు త్వరలో నిర్ణయం కాగలవని ముఖ్య మంత్రి శ్రీ హనుమంతయ్య నేడు విలేఖరులతో చెప్పారు. సుమారు కోటి రూపాయల ఖర్చుతో యీ భవనాన్ని నిర్మిస్తున్నారు భవనంలో జాతీయ చాయకుల మైసూరు ప్రముఖుల చిత్ర పటాలను వుంచుతారు

శాసనసభ ద్వారా పశ్చిమ పాకిస్థాన్ రాష్ట్రంరద్దుకుప్రయత్నం

ఎన్నికలలో పోటీ చేసేందుకు వ్యతిరేకుల నిర్ణయం

కరాచీ, అక్టోబరు 8 పశ్చిమ పాకిస్థాన్‌ని ఏకరాష్ట్రంగా కలగలిపే చట్టాన్ని రద్దుచేయించుటమే తన లక్ష్యమని పశ్చిమ పాకిస్థాన్ రాష్ట్ర త్యతిరేక మహాసభ సమాలోచన సంఘం నేడు ఉద్ఘాటించింది పశ్చిమ పాకిస్థాన్ రాష్ట్రశాసన సభ ఎన్నికలకు పోటీచేసి, శాసనసభలోనే ఆ చట్టాన్ని రద్దుచేయ ప్రయత్నించాలని తన అనుయాయులకు సమాలోచన సంఘం ఆదేశించింది. అయితే పదవులను మాత్రం స్వీకరించరాదని స్పష్టపరిచింది

అక్టోబరు 14 వ తేదీన పశ్చిమ పాకిస్థాన్ రాష్ట్రం అవతరిస్తుంది

పశ్చిమ పాకిస్థాన్ రాష్ట్రాన్ని ప్రతిఘటించటంలో వివిధ పార్టీలతో సంప్రదించి వాటి సహకారాన్ని పొందేందుకు ఒక ఉప సంఘాన్నికూడా సమాలోచన సంఘం నియమించింది సమాలోచనసంఘ సమావేశానికి ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ అధ్యక్షత వహించారు

సమిష్టి నియోజకవర్గాల అవశ్యకత

ఢాకా, అక్టోబరు 8 పాకిస్థాన్‌లో సమిష్టి నియోజక వర్గాలను ఏర్పాటుచేసే విషయమై ఒక నిర్ణయంచేసే నిమిత్తం కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ యునైటెడ్ ఫ్రంట్ ప్రతినిధులు సమావేశం కావాలని తూర్పు బెంగాల్ శాసనసభ్యులు 7 గురు నేడు సూచించారు వీరంతా యునైటెడ్ ఫ్రంట్ సభ్యులే

"దేశంలో పార్టీలు మతకుల వర్గాలను పట్టి కాకుండా, జాతీయ ప్రాతిపదిక మీదనే ఏర్పడాలని యునైటెడ్ ఫ్రంట్ నిశ్చయించింది దేశంలో అన్ని అభ్యుదయవర్గాలు దీనిని సమర్థించినవి పార్టీలో దీనిని మీద చర్చ వివాదం పరిష్కారం కావాలి" అని వారు ఒక ప్రకటనలో వివరించారు

యునైటెడ్ ఫ్రంట్ లో ఉన్న నిజామే ఇస్లాం పార్టీ సంయుక్త నియోజక వర్గాలను ప్రతిఘటిస్తున్నది

ఈ ప్రతిపాదన చేసిన శాసనసభ్యులు పీరుద్దులీన్ షే, ఖ్వాజా అహమద్, దేవన్ ఘోష్, సైఫర్ రహ్మాన్, ఫణి మజుందార్, దివాన్ మహబూబ్ అలీ, అటా ఉర్ రహమాన్

వాళ్ళలకువచ్చే నష్టాలేవీ లేవనీ ఇందువల్ల ఉత్తర ప్రదేశ్‌ను విభజించాలనీ అన్నారు.

కె ఎమ్ పణిక్కర్ హిందూదేశ ప్రదేశ్ కేంద్రపాలిత రాష్ట్రంగానే ఉంచాలనే సూచనను సమర్థిస్తూ భారత సైనా పరిస్థితులలో శత్రువులు ప్రవేశించే అవకాశాలున్నాయనీ, దేశభద్రత దృష్ట్యా ఈ రాష్ట్రమును కేంద్రప్రభుత్వం స్వయంగా పరిపాలించడం మంచిదనీ, అన్నారు.

ఉత్తరప్రదేశ్ హిమాచల్ ప్రదేశ్

ఫజులాలీ సంఘంలో భేదాభిప్రాయాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 9 ఉత్తర ప్రదేశ్, హిమాచలప్రదేశ్ రాష్ట్రాలు తప్ప మిగిలిన అన్ని రాష్ట్రాలను గురించి ఫజలాలీ సంఘం ఏకగ్రీవంగా నిర్ణయించుకుంటే సంఘ అధ్యక్షులు ఫజలాలీ హిమాచల్ ప్రదేశ్‌ను కేంద్ర ప్రభుత్వం స్వయంగా పరిపాలించాలని సలహా ఇచ్చారు హిమాచల్ ప్రదేశ్‌ను పంజాబులో కలిపివేయాలని సర్దార్ పణిక్కర్, పండిత కుంజ్రూలు అభిప్రాయపడ్డారని తెలుస్తున్నది

ఉత్తరప్రదేశ్ ప్రస్తుతం ఉన్నట్లుగానే ఉండిపోవాలని శ్రీ ఫజలాలీ పండిత కుంజ్రూ అభిప్రాయపడ్డారు అయితే సర్దార్ పణిక్కర్, ఉత్తర ప్రదేశ్‌ను విభజించాలనీ, అగ్రా ముఖ్య పట్టణంగా నూతనంగా అగ్రా రాష్ట్రం మొకటి ఏర్పరచాలనీ అభిప్రాయపడ్డారు. కొత్తగా ఏర్పాటుచేసే ఈ అగ్రారాష్ట్రంలో మీరట్, డెహరాడూన్, బిజ్నోర్ జిల్లాలు, బాదాయూ మధ్యభారత్‌లో 4 ఉత్తర జిల్లాలు కలపాలని సూచించారు ఫజలాలీ పండిత కుంజ్రూలు ఈ వాదోపవాదాలు సమీక్షిస్తూ రాష్ట్రం పెద్దదైనంత మాత్రాన ఉత్తర ప్రదేశ్ పరిపాలన సౌకర్యం ఏమీ తగ్గలేదనీ ఈ రాష్ట్ర విభజన జరగాలని పెద ఆందోళన ఏమీ లేదనీ రాష్ట్ర విభజనవల్ల రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులేర్పడే ప్రమాదం ఉన్నదనీ, అన్నారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం పొడవుగా వుండటంవల్ల ఆ రాష్ట్ర వాసులకు పార్లమెంటులో ప్రాబల్యం ఏర్పడగలదనే వాదాన్ని ఖండిస్తూ ఉత్తర ప్రదేశం విభజించినా ఈ ప్రమాదం ఏర్పడవచ్చునని అయితే ఉత్తర ప్రదేశ్ వారంతా ఒకేవిధంగా ఓటు వేస్తారనడానికి వీలులేదనీ, ఇంకా గంగా శారదా నదుల నీటి పారుదల తూర్పు పడమర భాగాలకు రెండింటికీ ఉపయోగిస్తున్నాయనీ, ఇంగువల్ల ఈ రాష్ట్రం విభజించడం సముచితం కాదనీ ఫజలాలీ పండిత కుంజ్రూ లిద్దరూ అంగీకరించారు

ఉత్తర ప్రదేశం విభజించవలసిందని సూచించిన, పణిక్కర్, భారత సమాఖ్యలో పెద్ద రాష్ట్రాలు లుండడంవలన భారతదేశ ఐక్యతకు భంగం కలగవచ్చునని, ఇంతే గాక ఉత్తర ప్రదేశ్‌కు భారతదేశంలో అధికార ప్రాబల్యం కలిగినదని దక్షిణరాష్ట్రాలవారు భావిస్తున్నారనీ, విభజనవలన ఉత్తర ప్రదేశ్ కలగబోయే అపకారాలు తప్పుతాయనీ, అన్నారు.

ఉద్యోగ వార్తలు

కర్నూలు, అక్టోబరు 9: కర్నూలు జిల్లాలో అసిస్టెంట్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న శ్రీ ఎస్. వెంకటరావు, కాగవరపుల గోపాలకృష్ణమూర్తి, కె. వంశీధరరావు గారలను నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి నుంచి రైట్ ప్రత్యేక డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా ప్రభుత్వం శాశ్వతిగా నియమించారు.

విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, విజయవాడ, మద్రాసు, బెంగుళూరు, మైసూరు, హైదరాబాదు నిలుపు పరిచయి రాక!

కవిరాజ్ పండిత ఉద్గాత్త కర్మ వైద్య వాచస్పతి గురువంత ప్రఖ్యాతి పొందిన కల్ప కవి పెద్దపాటి ఇండియాలో 4 ముఖ్య నగరాలకు ప్రతినెలవిచ్చేపెంది.



* విశాఖపట్నం *
ప్రతినెల 10 మం॥ 2 నుండి సా॥ 7 30 వరకు గ్రీన్ లాండ్సు హోటలు. ఫోన్ : 682

* రాజమండ్రి *
ప్రతినెల 11 వ తేది శాంతి నివాస్ ఫోన్ : 22- A

* గుంటూరు *
ప్రతినెల 12-వ తేదీ ఉదయం శ్రీ కృష్ణ లాడ్జ్, స్టేషన్ రోడ్డు ఫోన్ : 181

* విజయవాడ-2 *
ప్రతినెల 13 తేదీ పెర్కంపోటర్ సుమతి బిల్డింగ్ గాంధీనగర్ ఫోన్ : 288

* మదరాసు *
ప్రతినెల 14 15 అంబాసిడర్ హోటల్ 161 మౌంట్ రోడ్డు, ఫోన్ : 88923

* బెంగుళూరు *
ప్రతినెల 16 మరియు 26 తేదీ సా॥ 7 నుండి మహాల్ హోటల్ గాంధీనగర్ ఫోన్:2422

* మైసూరు *
ప్రతినెల 17 తేదీ, ఇంద్రభవన్ హోటల్, దేవరాజ్ రోడ్ ఫోన్ : 590

* హైదరాబాదు *
ప్రతినెల 20 తేదీ, కాశీమహల్ హోటల్ కింగ్ కోఠీరోడ్, ఫోన్ : 5591

సంప్రదింపు వేళలు ఉ॥ 7-30 నుండి మ॥ 12 30 వరకు సా॥ 4 0 నుండి రాత్రి 7-30 వరకు నిలువైన పంపాలి కొందరు వేళలు తప్పకుండుటకు విమానములో ప్రయాణము చేయుదురు.

"నవరత్న కల్ప" వాడండి

పక్షవాతము మూర్ఛరోగములు మూత్రములు మధుమేహములు పచ్చలు గోమేదికములు పీనసములు, వగైరా కొమ్ముకి విలువగల రాళ్లు కలిసినది

నరములు బలహీనత అజీర్ణవ్యాధులు బోదకాలు, భగందరము పొల్లి వాపు వ్రణము మూలవ్యాధి ఉబ్బసం పోగొట్టి పూర్ణారోగ్యం ఇచ్చుటలో పాటిలేనిది

కోయంబత్తూరు, మదురై, తిరువిజయవాడ, కడప, సేలం, కాలికట్టు, ఎర్నాకులం, కొట్టాయం, తిరువేంద్రం, తిరువల్వేలి అడ్రసులకు ఉచిత విలాసరేటుకు వ్రాయండి

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams 'Navratna'

అభినవకాళిదాసు క్లాసినో (మద్రాసు) రోజూ 1 మ॥ 2, సా॥ 6, రా॥ 9.45 నిరోజాబారి మహా స్తరమైన చిత్రము

"కన్యాశుల్కము" తెలుగు

* పాత్రధారి * ఎన్ టి రామారావు

సైనిక ఇంజినీర్ సర్వీసెస్

"బాస్ & డైస్ సిబ్బందికి (2 అంతస్తులు) ఆఫీసు వసతిని విశాఖపట్నంలో నిర్మించుటకు" M E S ఆహ్వానించిన జాబితాలో ఉన్నట్టియు, పని విలువ తమ ఆర్థిక అందుబాటులో ఉన్నట్టియు కంట్రాక్టరులనుండి కమాండర్, వర్క్స్ ఇంజనీర్సు, మద్రాసు వారి నుండి టెండరులు కోరబడుచున్నవి పనుల కమారము విలువ రు. 2,80,000/-లు టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తులు కమాండర్, వర్క్స్ ఇంజనీర్సు, పోస్టు బాక్స్ నెం॥ జార్జి, మద్రాసు-9, వారికి 22-10-55 తేదీకి చేరేటట్లు, పంపవలెను AC-846 (6)

దక్షిణ రైల్వే

బహిరంగ ప్రకటన

బాంబాయి, మరియు కలకత్తా ప్రాంతాల ప్లేటులనుండి మద్రాసు సెంట్రల్‌కు పంపబడే పెడిపోవని స్వకాపరుగల అన్ని పార్సిళ్లు 15 అక్టోబరు 1955 తేదీనుండి ఇంతవరకూలా కాకుండా కొత్తగా ఏర్పాటుచేసిన అనుకూలమైన కొత్తగా తెరువబడిన పార్సిళ్ళ ఆఫీసులో డెలివరీ చేయబడునని పౌరులకు తెలియచేయడమైనది.

కాయపురం, రాజపాళ్ట్ మద్రాసు } మేనేజరు సెంట్రల్

R.M.D.C. CROSSWORDS, BANGALORE
WINNING LINE
CROSSWORD No. 300
CLOSED IN BANGALORE
4—10—55
2221 2121 1112 1221 2
RMDC MYSORE LTD.
BANGALORE

రైళ్ల రాకపోకలు

	బయలుదేరు వేళ	వచ్చే వేళ
సెంట్రల్		
కలకత్తా మెయిలు	రా 8-0	ఉ 7-30
గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్	ఉ 10-15	సా 5-0
విజయవాడ ప్యాసింజరు	ఉ 7-5	రా 8-50
పూరీ ప్యాసింజరు	రా 6-55	ఉ 9-5
విశాఖ ప్యాసింజరు		రా 11
పాలేరు ప్యాసింజరు		ఉ 5-15
బొంబాయి మెయిలు	రా 8-45	ఉ 6-20
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ 7-35	రా 7-25
రాయచూరు ప్యాసింజరు	ఉ 8-40	సా 8-30
రేణిగుంట ప్యాసింజరు	సా 5-30	ఉ 9 46
డిటో		రా 9-10
అరక్కోణం ప్యాసింజరు		సా 6-35
రేణిగుంట ప్యాసింజరు		రా 9-0
బెంగుళూరు మెయిలు	రా 9-0	ఉ 6-0
బెంగుళూరుఎక్స్‌ప్రెస్	మ 12-20	మ 3-5
బెంగుళూరు ప్యాసింజరు	ఉ 6-0	రా 8-30
బెంగుళూరు ప్యాసింజరు	రా 9-15	ఉ 5-5
జోలార్పేట ప్యాసింజరు	ఉ 11-30	మ 1-45
కొచ్చిన్‌ఎక్స్‌ప్రెస్	సా 5-55	ఉ 8 30
మెంగ్లూరుఎక్స్‌ప్రెస్	రా 7-30	ఉ 7-20
నీలగిరిఎక్స్‌ప్రెస్	రా 8-15	ఉ 6 55
జనతాఎక్స్‌ప్రెస్ (8వ తరగతిమాత్రం)		
మదరాసు బొంబాయి మధ్య జానానికి రెండుమార్లు సెంట్రల్ నుండి మంగళ శనివారములలో మధ్యాహ్నం 1-25 కి బయలుదేరుతుంది పోను, గురువారములలో మ॥ 8-40 కా॥		
మదరాసు-విజయవాడ-ఢిల్లీజనతా ప్రతి రోజు ఉదయం 11-0 బయలుదేరడం సా॥ 7-15 గం॥ కా॥ ఈ ఖంతో వారానికి మూడు రోజులు పోను, బుధ, శుక్రవారములలో ఢిల్లీదాకా వెళ్లగలదు		
ఎగ్మూరు (మెయిన్ లైను)		
మెంగోటప్యాసింజరు	ఉ 8-0	సా 6-50
ఇండోసిలోన్ ఎక్స్‌ప్రెస్	రా 8-0	ఉ 7-25
తిరువేంద్రం ప్యాసింజరు	రా 8-40	ఉ 5-25
తిరువనంతపురం ప్యాసింజరు	రా 10 5	ఉ 5-5
కడలూరు ప్యాసింజరు	మ 3-45	ఉ 11-20
ఎగ్మూరు (కార్డులైను)		
ధనుష్కోటి ప్యాసింజరు	ఉ 10-25	సా 2-55
త్రివేంద్రం ఎక్స్‌ప్రెస్	రా, 8-20	ఉ 6-10
తిరువల్వేలి ఎక్స్‌ప్రెస్	రా 7-20	ఉ 7-5
తూత్తుకుడి ఎక్స్‌ప్రెస్	రా 9-40	ఉ. 5-50
బీ చి		
కంటోన్మెంట్ స్టేషన్	ఉ 6-25	రా 8-22
"	సా 5-35	ఉ 9-52
"	సా 6-01	ఉ 9-27

ఆంధ్రపత్రిక

చందా వివరములు

	దినపత్రిక (ఆదివారపు సంచికతో సహా) రు	అ	పై
సంవత్సర చందా	36-	0-	0
అర్ధ సంవత్సర చందా	18-	8-	0
మూడుమాసములచందా	6-	12-	0
నెల చందా	3-	4-	0

విడి ప్రతి ఆదివారం 2 అణాలు, ఇతర దినములు 1 అణా

	వచిత్ర వారపత్రిక		
సంవత్సరం చందా	13	0-	0
అర్ధ సంవత్సర చందా	6-	8-	0

విడిప్రతి 4 అణాలు

ప్రకటన రేట్లు

కాజువల్ ప్రకటనలు

కాలం 1 అంగుళం ఒకటికి రు 7/-
"కావలెను", "అమ్మకమునకు", "విద్యా హక్కులు" మొదలైన సంగ్రహ ప్రకటనలకు లైను ఒకటింటికి అణా 14/-, వరి పదు వారీ ప్రకటనఒకటికి రు 8-8-0 కళలకు, కళాశాలలకు 4 లైనులకు మించని ప్రకటనలకు రు 2-8-0 అంతకుమించిన ప్రతిలైనుకు అణా 0-10-0

కాంట్రాక్టు ప్రకటనలు

కాలం అంగుళం	
50 అంగుళముల నుండి 100 అంగుళాలవరకు	రు 6-0-0
101 అంగుళాలు మొదలు	రు. 5-0-0

కాంట్రాక్టు స్థలము ఒక సంవత్సరంలోగా వినియోగించుకొనవలెను

టెండర్లు, లీగల్, మ్యునిసిపల్, ప్రాస్పెక్టుసులు మొదలైన ప్రకటనలకు కాలం అంగుళం ఒకటికి రు. 7/- చొ॥ చార్జి చేయబడును. ప్రత్యేక స్థానములకు 25% అదనము మొదటి పేజీకి 50% అదనము మొదటి పేజీ కనీస కొలత 2 అంగుళాలు × 2 కాలములు

బయర్ పేజీలు:

(లైను 2½ × 1½ అం) ప్రకటన ఒకటికి

కాజువల్	రు. 28/-
కాంట్రాక్టు:	
సంగీతం కనీసం 26 ప్రకటనలు	రు 24/-
సంగీతం కనీసం 52 "	రు 20/-

రంగు ప్రకటనలు:

కాజువల్	కాలం అంగుళం 1-కి
నలుపు + ఒకరంగు	రు 17-8-0
నలుపు + రెండు రంగులు	రు 20 0-0
కాంట్రాక్టు:	
నలుపు + ఒకరంగు	రు 15-0-0
నలుపు + రెండురంగులు	రు 17-8-0

ఇతర వివరములు వ్రాయండి.

నందికొండ నిర్మాణానికి అదనపు సిబ్బంది

త్వరగా ఇళ్లు కట్టడం ప్రారంభించాలని ప్రయత్నం

కర్నూలు, అక్టోబరు 1: నాగార్జున సాగర నిర్మాణానికి మరి రెండు డివిజను మంజూరుఅయాయి ఇప్పటికి 4 డివిజన్లు పనిచేస్తున్నాయి ఈ కొత్తడివిజన్లు ఆంధ్రలో ఈ నిర్మాణంక్రింద త్రవ్వబడిన పెద్ద, చిల్లకాలువలగురించి విపరంగా దర్యాప్తుచేస్తాయి త్వరలోనే యంత్రాలాళాను ఏర్పరచబడుతాయి అదికూడా ఏర్పడిన కొత్త మొత్తం 7 డివిజన్లు నాగార్జునసాగరం పని చేస్తూ వుంటాయన్నమాట

ఇప్పటికి ఒక డివిజను మూడర్లలో వుంది మూడర్లనుంచి డాము నిర్మించే స్థలానికి రోడ్డుకలపటానికి సంబంధించిన ప్రాథమికపని జరుగుతున్నది

ఇంకో డివిజను ఇక్కడే నీటిపారుదల ప్రధాన ఇంజనీరు కార్యాలయంలో సమూహాలు తయారుచేస్తున్నది

నాగార్జున సాగరం డాముకట్టేచోట ఒక డివిజనుసిబ్బందికి శిబిరాలు నిర్మించే పనికి మరొకటి, డాముకు దిగువగా కృష్ణపైకట్టే రోడ్డు, రైలు పంథా నిర్మాణంపనికి చూస్తున్నాయి

తిమరసు ప్రాంతాలలో తూచేసు జరిపే ఎనులకుగాను ఆంధ్రప్రభుత్వం 120 లక్షలూ, హైదరాబాదు ప్రభుత్వము 75 లక్షలూ కేంద్రానికి అడిగాయి రెండింటికి కలిసి మరుగు కోటి రూపాయలు మంజూరుచేసినట్లు పార్లమెంటులో తెలుపబడింది.

ఇంతవరకూ ఆంధ్రప్రభుత్వం మూడర్లకు రోడ్డువేయటానికి సుమారు 11 లక్షలు ఖర్చుపెట్టింది మరో 8½లక్షలు పెట్టి ఈరోడ్డుకు తారు వేయుతలిచారు నిర్మాణం ప్రారంభోత్సవంకాటికల్లా ఈపని పూర్తి చేయాలనుకుంటున్నారు

ఇదేవిధంగా హైదరాబాదు ప్రభుత్వము హైదరాబాదునుంచి డాముస్థలానికి 100 మైళ్లు తారురోడ్డువేయ తలపెట్టింది

రైలుపంతెన

కృష్ణమీద కట్టేరోడ్డు, రైలుపంతెనకు 80 లక్షలు ఖర్చుఅవుతుందని అంచనా రెండుప్రభుత్వాలు దీనికి ఒప్పుకొని, రైల్వేఅధికారుల ఆమోదానికి ఎదురుచూస్తున్నవి

హైదరాబాదుప్రభుత్వ నిర్మాణశాఖ, ప్రధానఇంజనీరూ ఈ మధ్య కర్నూలువచ్చి ఆంధ్రప్రభుత్వనిర్మాణశాఖ, ప్రధాన ఇంజనీర్లతో డాముస్థలానికి రెండువైపులాసిబ్బందికిని బాపాలు నిర్మించేవిషయమై సంప్రతింపులు జరిపారు ఈనివాసాలకు ఆంధ్ర వైపున 80 లక్షలు-అవతలి వైపున 40 లక్షలు ఖర్చు కాగలదని అంచనా

ఇదిట్లావుండగా, డాము నిర్మాణ స్థలానికి మూడ్‌ఖండ్ విద్యుచ్ఛక్తిని సరఫరా, చేపట్టుటకు తీగలు వేయటానికి ఆంధ్రప్రభుత్వం ఒక పథకం మంజూరు చేసింది దీనికి 95 లక్షలు అవుతాయట

ఆంధ్ర గవర్నరు ఈ నిర్మాణం విషయంలో చాలా శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిసింది ఇంతవరకూ అయిన పని జరగక పోయినా ఇక త్వరితగతిని జరగగలదని నాకు తెలిసినట్లు తెలిపింది

ఒరిస్సా ముఖ్య మంత్రి గతమాసంలో ఇక్కడికి వస్తారని అనుకున్నాను కాని వరదలవల్ల అది వీలుకలేదు

ఆంధ్ర ప్రభుత్వం మళ్లీ, ఒరిస్సా నాకు తెలిసిన మాట కన్నింటికీ సమాధానం మంజూరుచుందనీ, త్వరలో సమాధానం పంపదలచిన అవసరమని కోరుతుందనీ తెలిపింది

రాష్ట్రాభివృద్ధికి పన్నులు చెల్లించాలి

సహకారశాఖ మంత్రి విజ్ఞప్తి

హిందూపురం, అక్టోబరు 9 బడ్జెట్ లోటు భర్తీ చెయ్యడానికి ప్రభుత్వం విధించే పన్నులు చెల్లించి రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాలను అమలు జరిపే విషయంలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా స్థానిక పంచాయతీ బోర్డు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు గారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ సహకార వాణిజ్య పన్నుల శాఖల మంత్రి డి వంకటయ్యగారు అన్నారు కల్లూరు సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు

ఆ తరువాత జరిగిన జిల్లా ప్రజాపరిషత్ సంఘ సమావేశానికి మంత్రి భోజరెడ్డిగారు. అక్కడి నుంచి పంచాయతీ బోర్డు కార్యాలయానికి వెళ్ళారు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ రామచంద్రయ్య, తదితర సభ్యులూ స్వాగతం చెప్పారు

అక్కడ జరిగిన సభకు కల్లూరు సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీరాములుగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ వంకటయ్యగారు ఇట్లా ప్రసంగించారు "శ్రీరాములుగారి ఆత్మబలిదానం వల్లనే ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది శేషాచలపల్లో ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి డబ్బు తక్కువ ప్రజలు ప్రభుత్వాన్ని బలపరచాలి ఆంధ్రలో వ్యవసాయం ఎక్కువ పరిశ్రమలు లేవు పరిశ్రమలను అభివృద్ధి చెయ్యాలి అభివృద్ధి ప్రణాళికలు తయారవుతున్నవి ప్రభుత్వేతర సంస్థలను ప్రణాళికలో విస్మరించలేదు బడ్జెట్ లోటును భర్తీ చెయ్యడానికి ప్రభుత్వం కొత్త పన్నులు విధిస్తున్నారు. ఇవన్నీ మన రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యడానికి ఉద్దేశించినవే కనుక ప్రజలు విస్పష్టంగా పన్నులు చెల్లించాలి"

అటు తరువాత హరిజన వాడకు మంత్రి వెళ్లి హరిజనుల యోగక్షేమాలను విచారించారు

తమకు మంచినీటి బావి, వీధి దీపాలు స్థలాలూ కావాలని హరిజనులు అభ్యర్థించారు.

ధర్మవరంతాలూకా చేరువులు

కాంగ్రెసు అభ్యర్థన

ధర్మవరం, అక్టోబరు 6: తుంగభద్ర నీటిని ధర్మవరం తాలూకాలోని చెరువులకు సప్లయిచేయించేయత్నం ఏర్పాటు చేయవలసిందిగానూ, ధర్మవరం మంచి నీటి సప్లయి తథ కాన్ని వెంటనే అమలు జరపవలసిందిగానూ ప్రభుత్వాన్ని కోరుతూ ఈనెల 2వ తేదీన జరిగిన ధర్మవరం తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు

ధర్మవరం కాంగ్రెసువాది అక్కిపెద్ది రామశేషయ్యగారి మరణానికి సంతాపం ప్రకటిస్తూ ఒకతీర్మానంచేశారు

ఆంధ్రలో వర్షస్థితి

మద్రాసు, అక్టోబరు 9 నిన్న కడప ప్రాంతంలో 8 దుక్కులు, నెల్లూరు ప్రాంతంలో 2 దుక్కులు వర్షం కురిసింది కర్నూలు రెండురోజుల్లో చాలా ప్రాంతం మబ్బుగా ఉంటుంది అక్కడక్కడా ఉరుములు మెరుపుల్తో వానలు పడ్తాయి

కేంద్రం	గత 24 గంటలలో	జనవరి 1 నుంచి	సంవత్సర సరాసరి
కళింగపట్నం	0 2	84 2	40
గన్నవరం	0 1	38 6	—
కాకినాడ	—	28 6	41
బందరు	—	31 1	41
నెల్లూరు	1 0	18 6	39
ఒంగోలు	—	20 8	34
రేంటచింతల	—	29 2	36
విశాఖపట్నం	—	—	38
అనంతపురం	—	23 1	24
ఆరోగ్యవరం	—	19 5	36
కడప	1 5	—	30
కర్నూలు	—	39 0	35
హైదరాబాదు	—	30 6	29
మదరాసు	0 9	34 1	50
బెంగుళూరు	0.1	35 7	34
బళ్లారి	0 8	35 1	30
న్యూఢిల్లీ	—	29 8	36

పంజాబు వరద బాధితులకు సహాయం

కర్నూలు, అక్టోబరు 9 పంజాబులో వచ్చిన వరదలవల్ల నష్టపడినవారికి సహాయంగా ఆంధ్ర గవర్నరు రూ॥ 500 లాంఛన విరాళం పంపించారు

పెరుకు రైతులతో, ఫ్యాక్టరీ యజమానులతో దర్శలు

కర్నూలు, అక్టోబరు 8: పిప్పా పద్ధతిపై పెరుకును ఫ్యాక్టరీలకు సప్లయిచేసే పద్ధతి విషయం పండార మిల్లుల యజమానుల ప్రతినిధులతోను, పెరుకు ఉత్పత్తిదారులతోను మంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు ఈనెల 17వ తేదీని సంప్రతింపులు జరుపుతారు.

అప్పులపాలైనవారిని ప్రభుత్వం ఆదుకోవాలి

సహాయం గాని, ఋణాల వాయిదా గానీ ఏర్పాటు చేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ తీర్మానం

విజయవాడ, అక్టోబరు 8. వచ్చే కాకినాడలో సమావేశంలో ఋణగ్రస్తుల సహాయపడ్డం చేయ కలిగింది గానూ, అటువంటి పథకాన్ని ఆ సమావేశంలో తీసుకురావడానికి నిలుకాక పోతే 'మారటోరియం' ప్రకటించమని ప్రభుత్వానికి సూచిస్తూ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నేటి ముఖ్యాంశం తీర్మానించారు.

రైతులతో పాటు వ్యవసాయ కూలీలకు కూడా సహాయం మంజూరుచేయవలసిందిగానూ, సహాయాన్ని వ్యవసాయదారులలో చేపవారికిమాత్రమే పరిమితం చేయకుండిగా కాకాతీర్మానంలో నిశ్చయించారు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ సమాధాన వచ్చే డిసెంబరులో జరగవలసిన పెద్ద డిసెంబరులో జరగవలసిందిగా సంగమూరులో కాంగ్రెసు చేసిన అభ్యర్థనాన్ని ఆమోదించారు ఈ సమావేశ ప్రారంభోత్సవం చెయ్యడానికి త్రభారతి శ్రీ నెహ్రూను ఆహ్వానించాలనీ నిర్ణయించారు జిల్లా కాంగ్రెసు సంఘాలలో అధికసంఖ్యాకుల కిష్టా స్వప్రకారం ఈ సమావేశానికు అధ్యక్షత వహించవలసిందిగా ఉపముఖ్యమంత్రి నీలంసంజీవరెడ్డిగారిని అభ్యర్థించారు

కాంగ్రెసు అధ్యక్షుడు జి కిన స్వాతంత్ర్యోద్యమాలలో కైళ్ళకు వెళ్ళారని తనకు సంతృప్తికలిగిన వారికి రాజకీయ బాధితులుగా ధృవపత్రాలను ఇచ్చే అధికారం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి కాంగ్రెసు కార్యవర్గం ఇచ్చారు అటువంటి ధృవపత్రాలతో ధూములు కాకాలని పెట్టుకునే రాజకీయ బాధితుల దరఖాస్తులను పరిశీలనలో తీసుకోవలసిందిగా ఆంధ్రప్రభుత్వాన్ని రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గం కోరారు.

"కాంగ్రెస్ సందేశ్" అనే తెలుగు వారపత్రికను విడుదలని నిర్ణయించి అందుకు త్రియుతులు శ్రీ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్ వెంకటరాజాగారలు సభ్యులుగా ఒక ఉపసంఘాన్ని నియమించారు.

స్టాక్ ఎక్స్ఛేంజి దగాకోర్లకు మరణశిక్ష

దక్షిణ వియత్నాం ప్రధాని ఉత్తరువు

సైగాన్, అక్టోబరు 8: వేళ ఆర్థిక వ్యవస్థకు హానికలిగించేట్లుగా స్టాక్ మార్కెట్లలో మోసగించేవారికు మరణశిక్ష విధించవలసిందని దక్షిణవియత్నాం ప్రధాని డియాం 8వ తేదీన ఉత్తరువు చేశారు.

తెలిసి తప్పుడు ధరలకు ప్రచారం చేసేవారికి వేళ ఆర్థిక వ్యవస్థకు తలకిందులు చేసేట్లుగా తప్పుడు వర్తమానాలను ప్రచారం చేసేవారికి, అక్రమంగా తమ కలు విలక చేసేవారికి ధరల విధానాన్ని దెబ్బతీసే తప్పుడు చేష్టలను చేసేవారికి, అహార సప్లయిలను విరోధించేవారికి, ధరలు ఎగుడు దిగుడులకు కారకులయ్యే వారికి మరణశిక్ష విధించాలనీ, జారీ అమలులో జప్తుచేయాలనీ ఈ ఉత్తరువు నిర్దేశిస్తున్నది దీనికి వాణిజ్యవర్గాలు భయపడుతున్నారు.

కర్నూలు, అక్టోబరు 7: ప్రొద్దుటూరుతాలూకా కొర్రపాడు గ్రామంలో ఇత్తడి ఆదరంగా ఉంటున్న పోలీసులు ఈ నెల 15వ తేదీ నుంచి మరో 6 నెలలు ఉండాలని ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువు లిచ్చారు ఆ పోలీసుల ఖర్చు గ్రామస్థులే భరించాలి

మంజూరు

ప్రభుత్వంతో సంప్రదించి రాజకీయ బాధితులకు భూములిచ్చే కార్యక్రమం త్వరగా జరిపించడానికి వినియోగపడే మార్గాలు పరిశీలించడానికి ముగ్గురు సభ్యులతో పథకం ఉపసంఘాన్ని ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఏర్పాటుచేశారు

కదిరి - పుంట్లపల్లి రోడ్డునుకలిపే ఒక చిన్నబాట నిర్మాణంలో అక్టోబర్ 3 నాడు, మంత్రి డా॥ కాళేశ్వరరావు పెనుగొండ సబ్‌కలెక్టర్ శ్రీ రామమూర్తి, లాంఛనంగా కొన్ని తట్టలమట్టి పోశారు,

తెలుగుల జాతీయాభివృద్ధి ప్రాంతంలో ఉన్న కర్లలో బాలల ఉద్యానవనానికి స్థానిక పంచాయతీ మంత్రి డా॥ ఎ. జి. కాళేశ్వరరావు శంకుస్థాపనచేశారు శ్రీ కల్లూరి సుబ్బారావు, శంకుతను స్థాపించటంలో తోడ్పడుతున్నారు.

తెలుగుల జాతీయాభివృద్ధి ప్రాంతంలో ఉన్న సైదాపురంలో అనంతపురం కలెక్టరు శ్రీ కొండలరావు, పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు



తెలుగుల ప్రాంతపు జాతీయాభివృద్ధి కార్యక్రమానికి శ్రీమతి సరస్వతి కొండలరావు, అక్టోబర్ 2 నాడు ప్రారంభోత్సవం జరిపారు



ఆంధ్రరాష్ట్ర ద్వితీయ వార్షికోత్సవంనాడు కర్నూలు వాటకరపరిషత్తు లలితకళాసమితి ఏర్పాటుచేసిన సభకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ బంగా కనకయ్య గోపాలరావు ప్రసంగించారు.

గుంటూరులో ఆంధ్ర ఉపాధ్యాయ మహాసభ

గుంటూరు, అక్టోబరు 8 ఆంధ్ర రాష్ట్ర ఉపాధ్యాయ మహాసభ ఈ నెల 16 వ తేదీన గుంటూరు ఉన్నత పాఠశాలలో జరుగుతుంది ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బి గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు

పట్టణ ఉపాధ్యాయులు విస్తృత సమావేశమై ఈ క్రింది వారితో ఆహ్వానం పంపిన నెలకొల్పారు దీనికి శ్రీ జి ఎస్ ప్రకాశం అధ్యక్షుడు, త్రియుతులు ఎ జి కేశవరావు, కె నాగకోటేశ్వరరావు, జి కె వి నరసింహంగారు కార్యదర్శులు శ్రీ వేమూరి లక్ష్మీనరసింహం కోశాధికారి.

ప్రతినిధి రుసుము రెండు రూపాయలు నిర్ణయించారు ఈ రుసుము నకు కోశాధికారి పేట 16 వ అడ్డరోడు, కడ లైను క్రాస్ పేట చిరునామాకు పంపాలని ఆహ్వాన సంఘం తెలియచేశారు.

విజయవాడ, అక్టోబరు 7: కృష్ణా జిల్లా పింగళి కార్మికాయ సంఘంలో జగయ్యపేట శాసనసభ్యుడు గోసుకుంట్ల వాగేశ్వరరావు సుప్రసిద్ధుడు, కపిలేశ్వరపురం గ్రామ కౌలుదారుడు శాసనసభ్యుడు వెంకటసుబ్బయ్యగారిని సభ్యులుగా ప్రభుత్వం నియమించింది

గుంటూరులో రైల్వే వసతులు

శ్రీ అలగేశన్ హితవు

"అమరావతి అభివృద్ధి కావాలనలేదేమో!"

గుంటూరు, అక్టోబరు 8. ఒకానొక వ్యక్తి ఆంధ్రసంస్కృతీ రాజధానిగా విలసిల్లిన, చారిత్రిక ప్రాధాన్యక్షేత్రం అమరావతిని యాత్రాస్థలంగా అభివృద్ధిచేసే విషయంలో ఆంధ్రప్రభుత్వం ఎంతో శ్రద్ధ చూపిస్తారని ఆశిస్తున్నానని గుంటూరు పురపాలకసంఘం నిన్న తీర్మానించింది. పురపాలకసంఘం అధ్యక్షుడు టి. వెంకటరావుగారు అధ్యక్షత వహించారు. ఎన్. అంకయ్య నాయుడుగారు సభ్యులపక్షాన తీర్మానం ప్రవేశపెట్టారు.

గుంటూరు ఇంకా శుభ్రంగా ఉండవచ్చు

అమరావతిని యాత్రా కేంద్రంగా అభివృద్ధి చెయ్యవలసిందిగా ఆంధ్రులు కోరవందుకు ఆనందించాం. ప్రకటిస్తూ శ్రీ అలగేశన్ సభ్యుల ప్రశ్నలకి ఇట్లా సమాధానం చెప్పారు "అమరావతిని యాత్రాస్థలంగా అభివృద్ధిచేసేవిషయం త్వరలో పరిశీలనకు తీసుకుంటాను. అక్కడికి మంచిరోడ్లు వేయించి ఇతర సౌకర్యాలను లేర్పాటుచేసే విషయం పరిశీలిస్తాం. గుంటూరు పురపాలకసంఘం ఇంకా శుభ్రంగా ఉండవచ్చు. ఇప్పుడు పురపాలకసంఘం నిన్న పాయించాలం సమర్పించిన పారసభ్యత్వానికి సమాధానంగా కేంద్రప్రభుత్వ రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఏ. వి. అలగేశన్ అన్నారు. అధ్యక్ష పురపాలకసంఘం అధ్యక్షుడు టి. వెంకట్రావుగారు అధ్యక్షత వహించారు. ఎన్. అంకయ్య నాయుడుగారు సభ్యులపక్షం వహించారు.

గుంటూరు పురపాలకసంఘం

గుంటూరు పురపాలకసంఘం ఉపాధ్యక్షుడు కాకి వెంకటరావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో జి. రామమూర్తి గారు జి. సోమరాజు గారు, ప్రధానోపాధ్యాయులు వెంకటరత్నంగారు ఉపన్యసించారు. అతిథులకు ఫలహారాలు పంచిపెట్టారు. కావలి స్థానికోద్యోగులలో జరిగిన ఉత్సవాలలో శేషగిరి సుందరరామిరెడ్డి గారు విద్యార్థులకు కాస్ట్రాభివృద్ధిని గురించి ఉపన్యసించారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

పామర్రు

ప్రధానోపాధ్యాయులు యం. వీరభద్రరావుగారు జాతీయపతాకం ఎగరవేశారు. వి. వి. వలపతి రావు వి. హేమాంబరదాసు, వి. వి. వలపతి రావు, కోటి దుర్గా మల్లికార్జునరావు, బండి వెంకట సుబ్బయ్య, పి. పటుంబరావుగారలు కొందరు విద్యార్థులు ప్రసంగించారు.

కళింగపట్నం

కోకారి బోర్డు హైస్కూలులో జరిగిన ఉత్సవాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, జాతీయపతాకం వందనం చేశారు. ప్రధానోపాధ్యాయులు కె. క్రిష్ణారావుగారు, ఆంధ్రసంస్కృతి గురించి రాష్ట్రాభ్యుదయాన్ని గురించి ఉపన్యసించారు. పాటి శ్రీ రామములు గారికి జోహారు అర్పించారు.

మార్కాపురం

లక్ష్మీనారాయణ పాఠశాలలో వి. రమణయ్యగారి అధ్యక్షతన జరిగిన సభలో వి. వీరనీలకంఠమూర్తి ఎ. వెంకటేశ్వరరావుగారలు ఉపన్యసించారు. పాఠశాల బాలికలు, జాతీయ గేయాలు పాడారు. అనంతరం పిల్లలకు తినుబండారాలు పంచిపెట్టారు.

దాక్షారామ

స్థానికోన్నతి పాఠశాలలో ఎక్కిరి మూర్తిరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ పారిశ్చంద్రరావుగారు రాష్ట్రాభివృద్ధిని గురించి ఉపన్యసించారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

కోలారు

మైసూరు ఆంధ్ర మహాసభ విద్యోదయ మహామండలి సంయుక్తాధ్వర్యంలో జరిగిన రాష్ట్రావతరణోత్సవాలలో జగదీశ చంద్రరాయలవారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఎన్. నారాయణ రావుపతి కర్నాటగారు జాతీయపతాకం ఎగరవేశారు. అధ్యక్షులు, ఇతర రాష్ట్రాలలో ఉండిపోయిన తెలుగు వారిని మొదలైన ప్రాంతాలకూడా తిరిగి ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని కోరారు. పిమ్మట కలిదిండి వెంకటాద్రి శర్మ, తిరిగొప్పల ప్రభోగందరెడ్డి, ఊటుకూరి మునిరామశ్రేష్ఠి, కేసనుత్తి భక్తవత్సలనాయుడు, జనాబ్ మహమ్మద్ ఖుతేషీ, కొటాబత్తుని లలితమ్మ ప్రభృతులు ఆంధ్ర రాష్ట్రావతరణాన్ని గురించి ఉపన్యసించారు. అనంతరము, రకరకాల వినోద ప్రదర్శనలు జరిపారు. కెవ రెండు పాలు చిన్నప్పగారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

నూజివీడు

స్థానికోన్నతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తోపల్లి శ్రీ రామచంద్రమూర్తిగారు, పతాకావిష్కరణ జరిపి విద్యార్థులకు, రాష్ట్రాభివృద్ధినిగురించి ఉపన్యసించారు.

పుత్తూరు

ఉదయం బాలభటులు శాంతి మేళాలతో ప్రభాత ఫేరీ జరిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జాతీయపతాకం ఎగరవేశారు. టి. శ్రీనివాసయ్య, కరసింహయ్య, వైరాయోగిగారలు ప్రసంగించారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

తుళ్లూరు

గుంటూరు తాలూకా తుళ్లూరు బోర్డు హైస్కూలులో జక్కుల వేణారావుయ్యగారి అధ్యక్షతన జరిగిన సభలో డి. వెంకటరత్నం, వెంకటరమణి రామకృష్ణశర్మ, పి. ఆంజనేయశర్మ, పి. తిరుపతయ్య, ఎ. పూర్ణచంద్రరావు గారలు ప్రసంగించారు. పి. శేషగిరి రావుగారు పతాకాలు పంచిపెట్టారు. యస్. సీతారామయ్యగారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

పాయకరావుపేట

శ్రీ జాతీయోదయశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలలో యడ్రరామారావుగారి అధ్యక్షతన సభ జరిగింది. విశాలాంధ్ర ఏర్పడవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

జమ్మలమడుగు

హిందూకారిణీ న్యాయశాస్త్ర కళాశాలలో ఆచార్య వి. శేషారావుగారాయుడుగారి అధ్యక్షతన జరిగిన సభకు సుమారు వందలమంది స్త్రీ పురుషులు హాజరైనారు. ఆచార్య పార్థసారథి, రామస్వామిగారలు రాష్ట్రావతరణాన్ని గురించి ఉపన్యసించారు. పుట్టి శ్రీ రాములు గారికి జోహారు అర్పించారు. "తెలుగు కోసం" అనే నాటిక ప్రదర్శించారు.

కురుపాం

బోర్డు ఉన్నతపాఠశాలలో జరిగిన ఉత్సవాలలో సుంకిన తిరిటిబాయుడుగారు పతాకావిష్కరణ జరిపారు. సుబ్రహ్మణ్యం, కొరాయణరావు, అగస్టయిన్, జానగారలు ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయుల వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

మిర్తిపాడు

రాజమహేంద్రవరం తాలూకా మిర్తిపాడులో జరిగిన సభలో హితకారిగారు రాష్ట్రావతరణాన్ని గురించి ప్రసంగించారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. తుంగిరి మల్లికార్జునరావుగారు వందన సమర్పణ చేశారు.

రామచంద్రపురం

ఆంధ్ర విద్యా పరిషత్తులో పంచమి తిథి జరిగింది. కే. యస్. యస్. ఆచార్య అధ్యక్షతన సభ జరిగింది. విశాలాంధ్ర ఏర్పడవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

జమ్మలమడుగు

ప్రధాన పాఠ

మనోహరమైన చలదనం
హాయివి కలిగించును

బెంగాల్ కెమికల్ వారి
గోల్డెన్ ఆమ్లా
తైల మూనె
దాని శాశ్వతి, సువాసన పాటిలేనివి
పుష్కలముగా కేశములను పెంచుటకు ప్రశస్తమైనది

నేటినుండి వాడడం మొదలు పెట్టండి. పెద్ద పొలములన్నిటి లోను దొరకును
బెంగాల్ కెమికల్
కలకత్తా, బొంబాయి కాన్పూర్
మద్రాసు స్టేటు డిస్ట్రిబ్యూటర్లు
మెసర్సు ఆర్ ఎల్ గొండర్ & కంపెనీ, లిమిటెడ్, బంబాయి-2, మద్రాసు.
ఆంధ్ర స్టేటు డిస్ట్రిబ్యూటర్లు మెసర్సు సత్యనారాయణ ఫార్మసీ, విజయనగరం & మస్తురీవీధి, విజయవాడ 1

ప్రతి కలమము ముదలు పడువరకు

స్థాపితము 1920 సంవత్సరం
సమస్త దర్మ వ్యాధులకు, తెలుపు మచ్చలు వగైరాలకు చికిత్సా నిపుణులు
కట్టాగు, కుబడా ఉచితము.
రెడ్డి & కో, (రిజిస్టర్డు)
గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా
(కరూ) కోడు కు

JEWEL FITTED WATCHES
AT LESS THAN HALF PRICES
EACH GTD. 10 YEARS
POCKET WATCH 24/- 10/-
" SUPERIOR 26/- 12/-
" 7 JEWELS 52/- 25/-
" 15 JEWELS 76/- 35/-

FREE INDIA WATCH Co.
POST BAG No 6724 CAL.-7.

ఇప్పుడు ఇండియాలో లభ్యమౌతున్నది
పామాలీవ్
టాల్కమ్ డీలక్స్

మీరు ఎదురుచూస్తున్న టాల్కం 'పౌడర్' మేలైన టాల్కులోని అన్ని గుణాలతో కొత్త పరిమళం ఉత్తమమైన 17 సెంట్స్ నుంచి నైపుణ్యంతో తయారు చేయబడినందున పామాలీవ్ టాల్కం డీలక్స్ విరజిమ్మే సువాసన మిమ్ము ఆనందపరుస్తుంది గంటల తరబడి చల్లగా, హాయిగా వుంటుంది!



తడకలో పోయినే ఆరోగ్యానికి
బాగా రాస్తే చిలుకు పోయిగా వుంటుంది
పెటకుండా వుండడానికి జాగ్రత్తగా రాయండి
కాళ్లకు అలసట తీర్చి ఉత్సాహం మివ్వడానికి

పామాలీవ్
టాల్కమ్ డీలక్స్

Printed and published for NageswaraRao Estates Ltd by S. Kadha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St, Madras 1 Editor S Sambhu Prasad

హైస్కూలు 75 వ వార్షికోత్సవం

పూర్వవిద్యార్థి డా॥ రాధాకృష్ణన్ అధ్యక్షత

తిరుపతి, అక్టోబరు 8 డిసెంబరు 48 వ జరుగనున్న శ్రీ గుంటూరు టి ఎం హైస్కూలు 75 వ వార్షికోత్సవానికి భారత ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షత వహించడానికి అంగీకరించారు ఈ పాఠశాల పూర్వం తిరుపతిలోఉండగా, ఆయన ఇందులో చదువుకొన్నారు ఆయన ఇక్కడికి వచ్చినప్పుడు తిరుమల, తిరుపతిలూడా సందర్శించి, శ్రీ వేంకటేశ్వరుని అర్చిస్తారు (స్వ వి)

కాందిశీకుల పెన్షన్

కర్నూలు, అక్టోబరు 7 నిర్వాసులుగా పాకిస్థాన్ నుంచివచ్చి రాష్ట్రంలో ఉద్యోగ విరమణ వేతనం (పెన్షన్) తీసుకుంటున్న వారికి బయాసాలు ఇచ్చే సందర్భంలో ప్రస్తుతం అమలులో ఉన్న ఏర్పాట్లనే 1956 మార్చి 31 వ తేదీవరకూ పొడిగించుకూ రాష్ట్రపతి ఆదేశించారని కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేశారు

ఇప్పటికే బయాసా పొందినవారు వచ్చే సంవత్సరానికి మాత్రమే 1956 మార్చి 31 వరకూ అదే మొత్తం ఇస్తారు.

ఆంధ్రనాటక కళాపరిషత్తు కార్యక్రమం

హైదరాబాద్, అక్టోబరు 8 ఆంధ్ర నాటక కళాపరిషత్ 19 వ వార్షికోత్సవాలు హైదరాబాద్‌లో ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకూ జరుగుతాయి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు అధ్యక్షత వహిస్తారు ప్రసిద్ధి పొందినటి శ్రీమతి భానుమతి హీరోయిన్ గా ప్రారంభిస్తారు ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి బహుమతులు పంచిపెడతారు ఈ సందర్భంలో శ్రీమతి తారా రాదారి భరతనాట్యం, శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు పాటలు పోటీ జరుగుతాయి

ఈ ఉత్సవాలు ఏర్పాటు చేయడానికి ఈ క్రింది వారితో అభ్యర్థనసంఘం పెట్టారు. దీనికి హైదరాబాద్ మంత్రి శ్రీ ఎం రెడ్డి అధ్యక్షుడు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె వి నరసింగరావు, శ్రీమతి సంగం లక్ష్మీబాయమ్మ, శ్రీ సూర్యనారాయణప్ప ఉపాధ్యక్షులు శ్రీ పమ్మూరి అంజనేయశర్మ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ అర్ కృష్ణ, శ్రీ యశోదాదేవి కార్యదర్శులు

దిగంబర జైనులకు ఒక విజ్ఞప్తి

గ్వాలియర్, అక్టోబరు 7 జైన దేవాలయాలలో హరిజనులకు ప్రవేశం కలిగించాలనికోరుతూ జైన ఎంపీయులకు మధ్య భారత్ ముఖ్యమంత్రి శ్రీ కాటజు ఒక విజ్ఞప్తి చేశారు ఇందూర్ శ్వేతాంబర జైనులు హరిజనులకు అలయ ప్రవేశమిస్తూ ఆదర్శప్రాయం కావించుకున్నవారిని అభినందిస్తూ దిగంబర జైనులు కూడ వీరిని అనుసరించాలని కోరారు

జొన్నల ఎగుమతి

బొంబాయి, అక్టోబరు 7 జొన్నల ఎగుమతిని ఉచితం గా అనుమతించే విధానం వెంటనే అమలులో కొస్తుంది అయితే ఏ ఒక్కరూ కూడా 500 టన్నులకుమించి ఎగుమతి చేయరాదు డిసెంబరు ఆఖరువరకూ కాగానే, నిర్ణయించిన పరిమితి పూర్తిఅయ్యే వరకుగాని, ఇది అమలులో వుంటుంది

పంచాయతీ ఉద్యోగుల వేతన ప్రమాణాలు

పెంచాలని కృష్ణాజిల్లా ఉద్యోగుల వినతి

బెజవాడ, అక్టోబరు 9

పంచాయతీ ఉద్యోగుల వేతన ప్రమాణాలు పెంచాలనీ, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ పిల్చుండికి ప్రావిడెంటు ఫండు విధి ఏర్పాటు చేయాలనీకృష్ణాజిల్లా పంచాయతీ ఉద్యోగుల సభలో విజ్ఞప్తిచేశారు వీరి సంఘ ప్రథమ వార్షికోత్సవం కానవల్లు శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షతన ఇక్కడ జరిగింది

స్థానిక పరిపాలనమంత్రి డా॥ ఎం వి వెంకటేశ్వరరావుగారు సభను ప్రారంభిస్తూ పంచాయతీ ఉద్యోగుల విగ్యుక్త ధర్మాలను వివరించారు సంఘ అధ్యక్షుడు శ్రీ బి ఎంత్ సింగ్ నివేదిక చదివిన అనంతరం శ్రీ యుతులు మల్లెల శ్రీరామమూర్తి, సందూరి సీతాపతి, అనిసింగరాజు, జయరామారావు, బొగ్గా సీతారామయ్య, చోడవరపు సుబ్బసూరిదొరావు, చిర్రి పూరి వాగభూషణాచార్యులు వడ్డి ముత్యాలరావు మాట్లాడారు

తిరువాతి పంచాయతీ 'ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్' ఉద్యోగాలకు సూటికి 75 మందిని సీనియర్ పంచాయతీ ఉద్యోగులనుండి తీసుకోవాలనీ, పంచాయతీ సభ్యార్థి పేటు పద్ధతిని 'జిల్లా యూనిటుగా' రద్దుచేయాలనీ, పదిసంవత్సరాలుగా పనిచేస్తున్న వారిని ఇన్ స్పెక్టర్లుగా నియమించాలనీ కోరుతూ తీర్మానాలు చేశారు పంచాయతీ సిబ్బందిని 'కార్యదర్శులు' అన్న పేరుతో వ్యవహరించాలని, కలెక్టర్లకు పైకలుగజేయాలనీ కూడా కోరారు

తిరువాతి సంఘ కార్యదర్శి శ్రీ లక్కరాజు వెంకటప్పయ్యరావు సందర్భ సమర్పణతో సభ ముగిసింది (స్వ వి)

భూసంస్కరణల సంఘం

కర్నూలు, అక్టోబరు 8 భూమి పంపంస్కరణల సంఘం ఈ నెలాఖరులో పని ముగించగల దని తెలుస్తున్నది ప్రస్తుతం ఈసంఘానికి కార్యదర్శిగా వ్యవహరిస్తున్న శ్రీ పి కృష్ణప్పా మి, తిమ పని పూర్తికాగానే రెవిన్యూశాఖ ఉప కార్యదర్శిగా వ్యవహరిస్తారు

ఆంధ్ర విశ్వవిద్యాలయ గౌరవ పట్టములు

కర్నూలు, అక్టోబరు 7 రాష్ట్ర గవర్నరు పి ఎం త్రివేదిగారికి, ముఖ్యమంత్రి గోపాల రెడ్డిగారికి, డాక్టర్ అఫీలెర్స్ గౌరవపట్టము యివ్వడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేట్ చేసిన నిర్ణయాన్ని, అధ్యక్షుడు అమోదించారు వారిద్దరి పేరు కంటేశ్వరశాస్త్రులు గారికి కళా ప్రపూర్ణ బిరుదం యివ్వాలని సిండికేట్ చేసిన నిర్ణయాన్ని కూడా ఆమోదించారు.

వేదాంత కవికి సన్మానం

విజయవాడ, అక్టోబరు 6 వేదాంత కవిగారికి 26, 27 తేదీల (విజయదశమి) లో విజయవాడలో సన్మానము జరుపుటకు విశ్వ ఆంధ్ర రత్న భవనంలో జరిగిన సమావేశంలో తీర్మానించారు ఈ సమావేశానికి చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాదమూర్తిరాజాగారు అధ్యక్షత వహించారు

మొదటిరోజు సన్మానసభకు కలూరి చంద్రమౌళిగారు, రెండవరోజు సన్మాన సభకు డి సంజీవయ్యగారు అధ్యక్షత వహించడానికి అంగీకరించారు

ఈ విషయ వారితో అభ్యర్థన సంఘం యేర్పాటైంది

శ్రీయుతులు చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాదమూర్తిరాజా ఉపాధ్యక్షులు, ఎం అర్ అప్పారావు, జన్నాజి లక్ష్మయ్య కార్యదర్శులు, మల్లెల శ్రీ రామమూర్తి, బయళ్ళ వీరరాఘవ గుప్త, సంయుక్త కార్యదర్శులు, రాయని రాములు, సర్వా చిదంబరశాస్త్రి, బంకా రాములు కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు, తిరుగిరాల రాఘవయ్య, చుండూరు వెంకటరెడ్డి, పాతిన గణపతిరావు, మురపిళ్లి చిట్టి, కాంపిల్లి సైదులబ్బాయి, ఆళ్లుగా పాల కృష్ణమూర్తి, కూచిపెద్ది రాజయ్య, నూలి లక్ష్మీనారాయణ, అబూరి కాపినీడు, వి ఎ రాజా, తూర్మా బసవయ్య, చిర్రావూరు కామేశ్వరరావు ప్రభృతులున్నారు

కలిమిలేముల కలయిక

పూణా, అక్టోబరు 7 ఎర్రకోటలో పతాకం గా, త్రివర్ణపతాకం పెట్టుబట్టు పెట్టడంద్వారా రెండో పంచవర్ష ప్రణాళికాలంలో దేశంలో 120 లక్షలమంది ఉద్యోగాలు చేయార్హులయిన్న ఆశను తొలు ఆర్థిక మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి పారిశ్రామిక పెట్టుబడిపంతు ప్రారంభోత్సవం జరగుతూ అన్నారు

మనదేశంలో డబ్బుకు కొదవలేగు సంపత్తికి కొదువలేగు అట్లాగే దారిద్ర్యానికి కూడా కొదువలేదు ఆ సంకటిదుస్థితి ఈ దారిద్ర్యం కొండివిస్తోంది" అన్నారు

పైలా, అక్టోబరు 7 పోలియట్ రిపబ్లిక్ తయారు చేసిన ఎం ఎ జి మోటారు తూటిపట్టు లక్ష్మణ, ప్రధాన మంత్రి జీర్ న్యూయార్క్ ఫైమ్సు విలేకరితో చెప్పారు.

ప్రకాశంపంతులు గారికి సన్మానం

విజయవాడలో

విజయవాడ, అక్టోబరు 8 గాంధీ జయంతి ఉత్సవాల సంఘం నేటి ఉదయం టంగుటూరి ప్రకాశంపంతులు గారిని సన్మానించారు

రహదారి బంగాళా వద్దనుంచి ఊరేగింపుతో పంతులుగారిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి తీసుకు వెళ్ళారు

వేదపఠనంతో పంతులుగారిని పూలమాలాలంకృతులను చేశారు కానవల్లు శ్రీ మరపిళ్ళి చిట్టి ప్రకాశంగారికి మూడిన వస్త్రాలు బహూకరించారు. తొలి సభ ఉపసభాపతి శ్రీ ఎస్ అనంతశయనం అయ్యంగార్, ఆంధ్రకాంగ్రెసు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరాజు గారలు పంతులుగారు ఆంధ్రకు చేసిన సేవను ఉగడిస్తూ ప్రసంగించారు

క్షయనిర్మూలన కృషి

వైద్యశాఖ డైరెక్టర్ వివరణ

విశాఖపట్టణం, అక్టోబరు 7 విశాఖపట్టణం, తీయ బాధితులు సహాయానికి నిధులను అమ్మే కార్యక్రమానికి విశ్వాయంకాలం ఆంధ్రప్రభుత్వ వైద్యశాఖ డైరెక్టరు మేజర్ కె ఎస్ రావు ప్రారంభోత్సవం చేశారు జిల్లాకలెక్టరు శ్రీ కె, పి ఎల్ గ్విన్ సభకు అధ్యక్షత వహించారు సంఘగౌరవ కార్యదర్శి శ్రీ పంద్రంగి వరసింహారావు సంఘకృషిని వివరించారు.

తీయ వ్యాధి నిర్మూలనకు జరగనున్న కృషిని మేజర్ రావు వెల్పారు కర్నూలు, గుంటూరు, విశాఖపట్టణం లలో ఆరోగ్యక్రమాలను నెలకొల్పే ప్రయత్నాలు జరుగుతున్నవన్నారు డాక్టర్ కోంతి దక్షిణ మూర్తి, డాక్టర్ కుమారి హెచ్ లాజరస్, డాక్టర్ డి గోవిందరెడ్డి గారలు కూడా ప్రసంగించారు తీయ బాధితుల సహాయనిధి నిర్మాణ పథకానికి డాక్టర్ జి ఎస్ ఎస్ మూర్తివందనాలు సమర్పించారు

చీరాల పురపాలక సంఘం పన్నులు

పదివేలు బకాయిలు

చీరాల, అక్టోబరు 6 పురపాలక సంఘానికి పన్నులద్వారా రావలసిన ఆదాయంలో పదివేలురూపాయలలోటు లేదిందని కమిషనరు శ్రీ ఎస్ సీతారామయ్యగారాయుడు ఇవాళ సెలవిచ్చారు తమపన్నులు వసూలు చేయడానికి తిగివరర్యలు తీసుకొంటున్నామని ఆయన చెప్పారు

ఓటర్లజాబితా తయారు చేయాలని వినతి

పురపాలకసంఘం లోగడ తయారు చేసిన ఓటర్లజాబితా తప్పుగాఉన్నందువల్ల, ఈజాబితాలు తిరిగి తయారు చేయించాలనీ, ఇందుకు బిలుకెర్లను నియోగించాలనీ కోరుతూ పురపాలక సంఘం ఏకగ్రీవంగా తీర్మానించారు శ్రీ రావుల హరిప్రసాదరావు అధ్యక్షత వహించిన ఈ అవసర సమావేశంలో శ్రీ చేజర్లు కోటేశ్వరరావు మరికొందరు సభ్యులు కలిసి దీనిని ప్రతిపాదించారు (స్వ వి)

తూర్పు గోదావరి కొబ్బరి ధరలు

రాజమండ్రి, అక్టోబరు 8 ఈ నెల 1 వ తేదీతో పూర్తి అయిన వారంలో, యీ జిల్లాలో కొబ్బరికాయధరలు యీ విధంగా ఉన్నవి

అమలాపురం, కంకోర: రు 158, కటాకటి రు 150, చిటికాయ రు 120, నీటిబొండాం రు 100, అంబాజీపేట కంకోరు రు 192, కటాకటి రు 150, చిటికాయ రు 130, నీటిబొండాం రు 95, కాటికాయ నీటిబొండాం రు 84, చీలాటిపాలెం రు 85, రాజమండ్రి రు 110, కాకినాడ రు 100

అంబాజీపేట కేంద్రంలో 500 పూడ పుట్టి ధ 240 చొప్పున 59230 కాయలు ఎండ కొబ్బరి విడుదల అయింది

కేంద్రకార్మిక ఉపమంత్రి

కర్నూలు అక్టోబరు 8 కేంద్ర ఉప కార్మిక మంత్రి అలీదాలీ అక్టోబరు 11వ తేదీ ఉదయం కర్నూలులో పర్యటిస్తారు, కాయంత్రం కర్నూలులో బహిరంగ సభలో ప్రసంగిస్తారు 12వ తేదీ ఉదయం ఎయిర్ ఇండియా విమానంలో ప్రదేశం దర్శించి తుంగభద్ర డాంను ప్రదేశం దర్శించి కర్నూలు చేరి పూర్వం కీసు గుడూరు చేరుకుంటారు సందర్శిస్తారు.

హిట్లరు ఆత్మహత్య నిజం

కళ్లారాచూసిన వ్యక్తికథనం

ఫ్రాంక్‌ఫర్ట్ కాంప్ (పశ్చిమజర్మనీ) అక్టోబర్ 8 హిట్లర్ పాంతివిమానం పైలట్ గా ఉన్న హాన్స్ బాయర్, హిట్లర్ ఆత్మహత్యచేసుకొనటం తాను కళ్ళారా చూశానని నేటిక్కడ విలేకరులకు చెప్పాడు రష్యా కైగుసంచి విడుదలయి ఇతడు నేటం ఫ్రాంక్‌ఫర్ట్ వచ్చాడు

తనతో మొన్న మొన్న టివరకు పాన్ జాంకెయిల్లో పుండువచ్చాగ ఆగస్టు 15వ 80 మంది పత్యగ్రహాలతో దయ్యాలోకి వెళ్లగా తాయ-ను అరెస్టుచేశారు గోవాలో జాతీయ వాదుల నిరోధ్యమము బలపడుతున్నదనీ, ఇంతవరకూ 8200 మందికిమించే ఉద్యమం లో పాల్గొన్నారనీ, పోర్చుగీసు అధికారులు ఎంతో నిర్దాక్షిణ్యాలు దిమనసీతి నవలంబించినా వారేమీ వెంకటంలేదనీ ఆయన వన్నారు

లండన్‌లో పోర్చుగల్ అధ్యక్షుని కార్యక్రమం

పోర్చుగల్ అధ్యక్షుడు ఈ నెలలో బ్రిటన్ వచ్చినప్పుడు ఆయనగౌరవార్థం బ్రిటిష్ ప్రభుత్వం గానీ, పోర్చుగల్లు రాయబారిగానీ ఏర్పాటుచేసే ఏకార్యక్రమంలోనూ పాల్గొనరాదని లండన్లోని భారత హైకమీషనరు శ్రీమతి విజయలక్ష్మి నిశ్చయించుకున్నట్లు తెలిసింది

ఈఅధ్యక్షుని కార్యక్రమంలో బ్రిటన్ కాబినెట్టు హైకమీషనరు కలుసుకోవటం ఒక అంశంగా వుండి ఆ పనిచేయాలని శ్రీమతి విజయలక్ష్మి హాజరకాదు

గోవా జైళ్లలో 500 మంది

ఉద్యమం బలపడుతున్నది

బొంబాయి, అక్టోబరు 8 గోవాలోని పాన్‌జం మొదలైన జైళ్ళలో 500 మందికుపైగా ఉన్న పోలీసు జాతీయ వాదులు బందీచేయబడినట్లు పూనాస్థానిక ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ జస్వంత్ మెహతా అన్నారు

ఈయన మొన్న మొన్నటివరకు పాన్‌జం జైలులో వుండివచ్చాగ ఆగస్టు 15వ 80 మంది పత్యగ్రహాలతో దయ్యాలోకి వెళ్లగా తాయ-ను అరెస్టుచేశారు గోవాలో జాతీయ వాదుల నిరోధ్యమము బలపడుతున్నదనీ, ఇంతవరకూ 8200 మందికిమించే ఉద్యమం లో పాల్గొన్నారనీ, పోర్చుగీసు అధికారులు ఎంతో నిర్దాక్షిణ్యాలు దిమనసీతి నవలంబించినా వారేమీ వెంకటంలేదనీ ఆయన వన్నారు

లండన్‌లో పోర్చుగల్ అధ్యక్షుని కార్యక్రమం

పోర్చుగల్ అధ్యక్షుడు ఈ నెలలో బ్రిటన్ వచ్చినప్పుడు ఆయనగౌరవార్థం బ్రిటిష్ ప్రభుత్వం గానీ, పోర్చుగల్లు రాయబారిగానీ ఏర్పాటుచేసే ఏకార్యక్రమంలోనూ పాల్గొనరాదని లండన్లోని భారత హైకమీషనరు శ్రీమతి విజయలక్ష్మి నిశ్చయించుకున్నట్లు తెలిసింది

ఈఅధ్యక్షుని కార్యక్రమంలో బ్రిటన్ కాబినెట్టు హైకమీషనరు కలుసుకోవటం ఒక అంశంగా వుండి ఆ పనిచేయాలని శ్రీమతి విజయలక్ష్మి హాజరకాదు

గోవాకు మామూలుగా వెళ్లేనౌకలు

బహిష్కరించరాదని కార్మికుల నిర్ణయం

బొంబాయి, అక్టోబరు 7 గోవా, దమయ్యా, దామనీలకు వెళ్లే నౌకలను (రైమవ్ కీగా వెళ్లేవి) బహిష్కరించాలని అఖిలభారత రేవుకార్మికుల సమాఖ్య స్థానికసంఘం చేసిన నిర్ణయాన్ని ప్రస్తుతానికి అమలులో పెట్టరాదని స్థానికశాఖ నిర్ణయించింది స్థాయీ సంఘంకూడా త్వరలో సమావేశమై తమ నిర్ణయాన్ని వాయిదా వేయాలని తీర్మానిస్తారు మామూలుగా నౌకా శాఖల బహిష్కరణకు భారతప్రభుత్వం చాలా వ్యతిరేకంగా వున్నదని స్థానికశాఖ ప్రతినిధి కాప్టాన్ బోర్చుగీసు స్థావరాలకు ప్రత్యేకంగా వెళ్లే నౌకల బహిష్కారం మాత్రం కొనసాగుతుంది నిర్ణయం అమలుజరిపితే క్రమశిక్షణాచర్య తీసుకోగలమని కేంద్ర రవాణాశాఖ ప్రతినిధి హెచ్చరించినందువల్ల కార్మికులు తమ పైఖరి మార్చుకోవల్సి వచ్చిందని స్థానిక రేవు కార్మికుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మెత్రా చెప్పారు. విడిగా వెళ్లే నౌకలను బహిష్కరించడం ఆచరణలో నిరర్థకమైనదనీ కొందరు నిర్ణయించారు అక్కడికంచి పోర్చుగీసు స్థావరాలకు సరుకు అందించడానికి పోర్చుగీసు వారు కొత్త వాణిజ్యసంస్థతో ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు బిబిసి నుంచి భారతి ప్రభుత్వానికి తెలియవచ్చితే ఏమీ లాభం జరుగకపోగా పైపెచ్చు నిర్ణయం అమలు జరపరాదని హెచ్చరికలు అందాయని చెప్పాయి

భారతీయ వర్తకులు గోవాలో వాణిజ్యం జరుపకుండా ప్రభుత్వం గట్టి ఒత్తిడి తీసుకోలేదనికూడ శ్రీ మైత్రా తెలియజేశారు

కరాచీ రేవుకార్మికులు భారతి రేవు కార్మికుల నిర్ణయాలకు పూర్తి సహకార మివ్వగలమని చేసిన తీర్మానం గురించి అంతర్జాతీయ రవాణా సమాఖ్య మాత్రమే ఆలోచించగల దన్నారు పోర్చుగీసు స్థావరాలకు వెళ్లే నౌకలను బహిష్కరించే విషయమై నిర్ణయం దానికి ఒక ప్రాంతీయ సమావేశం జరగాలని పాకిస్థాన్, సింహళ రేవు కార్మిక సంఘాలకు భారత రేవు కార్మికుల సమాఖ్య సూచించింది

ఇండోనేషియా సైన్యాధిపత్య సమస్య

జకార్తా, అక్టోబరు 7 కమ్యూనిస్టు వర్గం కైదాలోగే లోకల ఇండోనేషియా సైన్యానికి కొత్త అధ్యక్షుడిని నియమిస్తుంది ప్రధాని బుర్హానుద్దీన్ హరిహర్ కేడెక్కడ ప్రకటించారు

కమ్యూనిస్టు వ్యతిరేకి అయిన సైన్యానికి, కస్ట్రోవాలిఒయో ప్రభుత్వానికి వైరాన్యానికి పర్యవసానంగా కమ్యూనిస్టులు సైన్యంలో పనిచేస్తున్నారని ఆరోపించి ప్రభుత్వం కూలిపోయింది

ఇండోనేషియా ఎన్నికల్లో యింకా 40 లక్షల ఓట్లను లెక్కపెట్టవలసి ఉన్నది ఇప్పటివరకూ పార్టీలకు వచ్చిన ఓట్లు లెక్క ఇలా 71,82,749 మాదిరకీ ఉలేమా 60,82,681, నమ్యూనిస్టు 60,58,175, కమ్యూనిస్టులు 5629446

ఆకాశవాణి

మంగళవారం అక్టోబరు 11

విజయవాడ

ఉ॥ 6 50 జ్ఞానకిం 6-55 ప్రసార విశేషాలు 7 తెలుగున వా॥ 7 15 సుప్రభాతం (బి) పరి 7-30 సుప్రభాతం పరి ఆంగ్లమున వార్తలు

మ॥ 1 సుప్రభాతం (ఎ) పరి 1 40 హిందీలో వా॥ 1 50 తెలుగున వా॥ 4 వాద్యసంగీతము టి రాజరత్నం పిళ్ళై నాదస్వరం పటభైరవి రాగాలాపన భైరవి రాగం పల్లవి టి పి సుబ్రహ్మణ్యం పిళ్ళై నాదస్వరం టి ఎస్ అర్ పటరాజ సుందరం నాదస్వరం

సా॥ 5 30 యామినీ పూర్ణిమ 6 సంగీత శిక్షణ 6 15 ప్రాంతీయ వా॥ 6 25 స్థానిక ప్రకటనలు 6 30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 పురాణ కాలక్షేపము 7 80 వాద్యసంగీతము టి ఆర్ మహాలింగం 7 40 పర్చు పిరికి 8 దాలిపర్తి పిచ్చిహరి నాదస్వరం 9 ఆంగ్లమున వా॥ 9 15 ఆంధ్రలో గ్రామపంచాయతీలు ఎ వి నాగేశ్వరరావు స్థానికశాఖ మంత్రి 9 80 కొనాశా రాజారావు విన 10 ప్రసార సమాప్తి.

ఉ॥ ద్రా॥ (ఎ)

6 50 జ్ఞానకిం 6 55 నేటి కార్యక్రమ వివరణ 7 వాద్యసమ్మేళనం 7 15 తమిళమున వా॥ 7 80 కె ఎస్ కృష్ణన్ 8 యంత్రసమ్మేళనం 8 15 ప్రసార సమాప్తి

మ॥ 12 80 టి ఎస్ కళ్యాణం 1 మహిళాలోకం 1 30 గీతమంజరి 1 40 హిందీలో వా॥ 1-50 గీతమాలిక 2 0 తమిళమున వా॥ 2 10 సుప్రభాతం (బి) పరి 2-40 ప్రసారసమాప్తి 4 సుప్రభాతం (బి) పరి 4 30 పాశ్చాత్య సంగీతము 5 ప్రసార సమాప్తి

సా॥ 5 30 లక్ష్మీకాంత పటరాజన్ వీణ 6 సంగీతపాఠం 6 15 ప్రాంతీయ వా 6 25 శాంతిమంత్రి 7 15 తమిళమున వా 7 80 సంధ్యాగానం 7-45 పి పరి 9 వాతావరణశాఖ 9 15 హిందీ కార్యక్రమము అర్ పూరంగపాణి 9 30 విజయవాడ పరి 10 గానపరిధి 10 30 ప్రసార సమాప్తి

ఉ॥ ద్రా॥ (బి)

ఉ 6 50 సుప్రభాతం ఎ పరి 7 తెలుగున వా 7 15 ఉదయగానము 7 80 ఎ పరి 8 ఆంగ్లమున వార్తలు 8 15 ప్రసార సమాప్తి

మ॥ 12 కార్మికులకు కార్యక్రమం 12 80 సుప్రభాతం ఎ పరి 1 గీతమాలిక 1 80 ఆంగ్లమున వా 1 40 గానమంజరి 1-50 తెలుగున వా 2 పారంగత విలయవిద్వాంసులు 2-15 ఎస్ ఎస్ మల్లిక వీణ 2 45 ప్రసార సమాప్తి 4 కూలితో దాసోహదర్ 4-30 సుప్రభాతం ఎ పరి 5 ప్రసార సమాప్తి

సా॥ 5 30 ఎ పరి 6 ఆంగ్లమున వార్తలు 6-15 ప్రాంతీయ వా 6-25 లలితగీతము 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7 తెలుగున వా 7 15 గ్రామస్థుల కార్యక్రమము 7 80 తిరుచ్చి పరి 7-45 కన్నుకుడి పంకజం రాజు అయ్యర్ 9 ఆంగ్లమున వా 9-15 తమిళగీతం 9 30 లలితగీతం 10 సుప్రభాతం ఎ పరి 10 30 ప్రసార సమాప్తి

హైదరాబాద్

ఉ॥ 6 50 సుప్రభాత్ 6-55 కార్యక్రమ వివరణ 7 తెలుగున వా॥ 7 15 టి సులోచన వీణ 7 45 గీత ఘజల్ 8 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ 8 80 బాలకృష్ణరావ్ ఠుంరీ 8-45 ఘజల్ 9 ప్రసార సమాప్తి.

మ॥ 12 80 భక్తిగీతాలు 12 50 మరాటీలో వా॥ 1 వేణుభక్తి గీతాలు 1 10 హిందీ పంకజ 1 50 తెలుగున వా॥ 2 ప్రసార సమాప్తి

సా॥ 5 80 బాలకృష్ణరావ్ ఠుంరీ 5-45 ఘజల్ గీత్ 6 మరాటీలో కార్యక్రమము 6 55 మరళ సంగీత్ 6 40 స్థానిక ప్రకటనలు 6 45 గ్రామీణుల కార్యక్రమము 7 తెలుగున వా॥ 7 15 గ్రామసీమ 7 45 కన్నుడమున వా॥ 8 ప్రస్తుత విశేషము 8-15 శ్రోతల కోరికలు 8 20 గీతమాలిక 8 80 టి ఘజల్ 9 ఆంగ్లమున వా॥ 9 15 ఉర్దూలో వా॥ 9-30 ఖయాల్ 10-15 బాలకృష్ణరావ్ ఠుంరీ 10-80 ప్రసార సమాప్తి.

అణుశక్తి నిర్వహణ వ్యవస్థ

డా॥ బాబాకు సమితి ఆహ్వానం

బొంబాయి, అక్టోబరు 7: సమితి రాజకీయ సంఘ సమావేశంలో ప్రసంగించడానికి డాక్టరు హోమి జె భాభాను ఆహ్వానించాలని నిర్ణయించారు మరో అంతర్జాతీయ శాస్త్రవేత్తలు సమావేశం వచ్చేనెలు మూడో వారంలో జరగాలని శ్రీ భాభా ప్రకటించివున్నందున, సమితి ప్రధాన కార్యదర్శి హైమర్ మెల్లం సలహామేర ఈ నిర్ణయం జరిగింది రాజకీయ సంఘసమావేశం వచ్చేవారం జరుగుతుంది అప్పుడు శాంతికోసం అణుశక్తి నియంత్రించి ఒక నివేదికను సమితికి అందజేస్తారు

అంతర్జాతీయ అణుశక్తిసంస్థ కార్యకలాపాలకు సమితి సర్వసభ్య సమావేశంలో ఆమోదం అవసరమని భారతదేశం అభిప్రాయపడుతున్నది దీనికను గుణంగా రెండు తీర్మానాలను రాజకీయ సంఘానికి సమర్పించింది వీటికి యుగోస్లావియా, బర్మా, ఇండోనేషియాలు సమర్థిస్తున్నాయి అమెరికా, మరో 7 పాశ్చాత్య రాజ్యాలు ప్రతిపాదించనున్న తీర్మానానికి ఇవి విరుద్ధంగా వున్నాయి

అణుశక్తి సంస్థకు స్వతంత్రతకోసం కల్పించాలని పాశ్చాత్య రాజ్యాలు తీర్మానం కోరుతోంది

క్రమము 7 తెలుగున వా 7 15 గ్రామస్థుల కార్యక్రమము 7 80 తిరుచ్చి పరి 7-45 కన్నుకుడి పంకజం రాజు అయ్యర్ 9 ఆంగ్లమున వా 9-15 తమిళగీతం 9 80 లలితగీతం 10 సుప్రభాతం ఎ పరి 10 30 ప్రసార సమాప్తి

హైదరాబాద్

ఉ॥ 6 50 సుప్రభాత్ 6-55 కార్యక్రమ వివరణ 7 తెలుగున వా॥ 7 15 టి సులోచన వీణ 7 45